ప్రతి నిత్యం తాజా వార్తలతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేషిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక
సుఫల అక్షరం
తెలుగు దినపత్రిక సామాన్యుడి అస్త్రం
Your Ad Here.
ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్ ) కొరకు సంప్రదించండి
EDITOR & PUBLISHER: 9391690609, OFFICE: 7893003409.
aksharamtsnews@gmail.com .... www.aksharamtelugudaily.com

www.aksharamtelugudaily.com RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM

SUNDAY 09TH NOVEMBER 2025 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 08 ISSUE : 219 COST : 3\- KHAMMAM, TELANGANA

ఆదివారం 09 నవంబర్ 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 219 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## సిరీస్ నెగ్గిన సూర్య సేన

**భారత్, ఆస్ట్రేలియా చివరి టీ20 రద్దు**

భారత్, ఆస్ట్రేలియా జట్ల మధ్య కీలకంగా మారిన చివరిదైన ఐదవ %ు%20 మ్యాచ్ వర్షం కారణంగా రద్దయింది. ఈ టీ20 మ్యాచ్‌లో కేవలం 4.5 ఓవర్ల ఆట మాత్రమే జరిగింది. ఫస్ట్ బ్యాటింగ్ చేసిన ఇండియా ఓపెనర్లు 4.5 ఓవర్లలో 52 పరుగులు చేసి దూకుడు కొనసాగించారు. కానీ గబ్బాలో వర్షం కురవడంతో మ్యాచ్ మొదట తాత్కాలికంగా నిలిపివేశారు. ఎంతకీ వర్షం తగ్గకపోవడం, కొన్ని ఓవర్లపాటు సైతం నిర్వహించే అవకాశం లేకపోవడం.. చాలా సమయం వృథా కావడంతో 5వ టీ20 మ్యాచ్ రద్దు చేస్తున్నట్లు అంపైర్లు ప్రకటించారు. దీంతో ఆస్ట్రేలియాతో జరిగిన ఐదు మ్యాచ్‌ల సిరీస్‌ను భారత్ 2-1 తేడాతో కైవసం

➤ మిగతా 2వ పేజిలో..

# విమానాశ్రయాల్లో గందరగోళ పరిస్థితులు

- పూర్తిగా గతితప్పిన ఆటోమేటిక్ వ్యవస్థలు
- విమానాల రద్దు.. ప్రయాణికుల ఆందోళన




**హైదరాబాద్,నవంబర్8( అక్షరం న్యూస్)** రెండు రోజుల నుంచి భారత్‌లోని పలు విమానాశ్రయాల్లో గందరగోళ పరిస్థితులు ఏర్పడుతున్నాయి. శుక్రవారం ఉదయం నుంచి ఢిల్లీలోని ఏటీసీ ఆటోమేటిక్ వ్యవస్థ పని చేయలేదు. దీంతో వందల విమానాలు రద్దు చేయాల్సి వచ్చింది. మధ్యాహ్నానికి ముంబైలో అదే పరిస్థితి ఏర్పడింది. ఇంకా అక్కడ పరిస్థితులు ఇప్పుడిప్పుడే కొలిక్కి వస్తున్నాయి. ఇప్పుడు తాజాగా హైదరాబాద్‌లో శంషాబాద్ విమానాశ్రయం లో ప్రయాణికులు ఆందోళన చేపట్టారు. ఇలా వరుసగా విమానాశ్రాయాల్లో జరుగుతున్న పరిణామాలపై కేంద్రం ప్రత్యేక దృష్టి పెట్టింది. దేశంలోని వివిధ విమానాశ్రయాల్లోని ఏటీసీ అటోమేటిక్ వ్యవస్థ పని చేయలేదు. 36 గంటలు దాటిన తర్వాత ఢిల్లీ, ముంబై, శివమొగ్గ ఎయిర్‌పోర్టుల్లో పరిస్థితులు కంట్రోల్‌లోకి వస్తున్నాయి. అందుకే శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ అధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఆ ప్రాంతాలకు వెళ్లే విమానాలను రద్దు చేశారు. ఈ విషయాన్ని ప్రయాణికులకు చెప్పకుండా రద్దు చేయడం గందరగోళానికి కారణమైంది. తమకు ముందస్తు సమాచారం లేకుండా ఇలా చేయడం ఏంటని ప్రయాణికులు ఆందోళనబాట

➤ మిగతా 2వ పేజిలో..



# ఈసీ ఏకపక్షంగా వ్యవహరిస్తోంది

- బీజేపీ కుట్రలు మేం బయటపెట్టాం
- అయినా చర్యలు ఈసీ తీసుకోవట్లేదు
- బీజేపీ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోంది
- ఓట్ చోరీపై రాహుల్ ఎనలేని పోరాటం
- 5 కోట్ల మందికిపైగా మద్దతు ఇచ్చారు
- టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్

**హైదరాబాద్,నవంబర్8** అక్షరం న్యూస్)
దేశంలోని ప్రజాస్వామ్య వ్యవస్థను దెబ్బతీసే విధంగా భారతీయ జనతా పార్టీ అవకతవకలకు పాల్పడుతోందని టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ తీవ్ర విమర్శలు చేశారు. గాంధీ భవన్‌లో శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా జరుగుతున్న ఓటు చోరీలపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నిరంతరం పోరాటం చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ పోరాటంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సంతకాల సేకరణ కార్యక్రమానికి ఇప్పటివరకు 5 కోట్ల మందికిపైగా ప్రజలు మద్దతు తెలిపారని వెల్లడించారు. లోక్‌సభతో పాటు మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ చేసిన అవకతవకలను కాంగ్రెస్ పార్టీ ఆధారాలతో సహా నిరూపిస్తోందని మహేష్ గౌడ్ పేర్కొన్నారు. కర్ణాటకలోని మహదేవ్‌పుర నియోజకవర్గంలో ఓటర్ల జాబితాలో జరిగిన భారీ తప్పిదాలు, బీజేపీ చేసిన మోసాలను రాహుల్ గాంధీ ఆధారాలతో సహా బయటపెట్టినా ఎన్నికల సంఘం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం దురదృష్టకరమని అన్నారు. హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో కూడా బీజేపీ చేసిన కుట్రలను రాహుల్ గాంధీ స్పష్టమైన రుజువులతో నిరూపించారని ప్రస్తావించారు. హర్యానాలో 25 లక్షలకుపైగా నకిలీ ఓటర్లు, 5 లక్షల డూప్లికేట్ ఓటర్లు, వందలాది తప్పుడు చిరునామాలు, వేలాది తప్పు ఫోటో వివరాలు ఉన్నాయని మహేష్ గౌడ్ వెల్లడించారు. ఒకే మహిళ ఫోటోతో 22 ఎంట్రీలు, 100 ఓటరు కార్డులు ఉన్నట్టుగా రాహుల్ గాంధీ నిర్ధారించారని ఆయన వివరించారు. ఇదే తరహాలో బీహార్‌లో కూడా బీజేపీ సహకారంతో "సర్" పేరుతో సంబంధం లేని ఓట్లను తొలగించిందని ఆయన విమర్శించారు. ఓటు చోరీ ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగించే చర్యగా ఆయన అభివర్ణించారు. ప్రస్తుత ఎన్నికల సంఘం బీజేపీ చెప్పుచేతుల్లో ఉందని, ఏకపక్షంగా వ్యవహరిస్తోందని ఆయన తీవ్రంగా ఆరోపించారు.ప్రజల్లో

➤ మిగతా 2వ పేజిలో..

## రాష్ట్రంలో పెరుగుతున్న చలితీవ్రత



**ఆదిలాబాద్ జిల్లాలో కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదు**

**హైదరాబాద్, నవంబర్8 :** రాష్ట్రంలో చలి తీవ్రత మొదలైంది. గత రెండు రోజులుగా అన్ని జిల్లాల్లో ఉష్ణోగ్రతలు తక్కువగా నమోదవుతు న్నాయి. రాత్రిపూట చలిగాలుల తీవ్రత ఎక్కువైంది. దీంతో చాలాచోట్ల కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఆదిలాబాద్ జిల్లా బేలలో అతితక్కువగా 14.7 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదవగా, రంగారెడ్డి జిల్లాలోని షాబాద్‌లో 14.7 డిగ్రీలు నమోదయింది. సంగారెడ్డిలోని జహీరాబాద్‌లో 14.8, శంకర్‌పల్లి 14.9, మొయినాబాద్ 15 డిగ్రీలు, ఆదిలాబాద్‌లోని భీమ్‌పూర్ 15, సంగారెడ్డిలోని జిన్నారంలో 15.1 డిగ్రీల



## పాకిస్థాన్, ఆఫ్ఘనిస్థాన్ మధ్య ఘర్షణలు

- శాంతి చర్చలు విఫలమవడంతో ఘర్షణ
- సైనికులు, పౌరులతో సహా వందల మంది మృతి

**ఇస్లామాబాద్, నవంబర్8 :** పాకిస్థాన్, ఆఫ్ఘనిస్థాన్ మధ్య నెలకొన్న సరిహద్దు ఉద్రిక్తతలను తగ్గించేందుకు జరిగిన శాంతి చర్చలు విఫలమయ్యాయి. ఖతార్, టర్కీ దేశాల మధ్యవర్తిత్వంలో ఇస్తాంబుల్‌లో రెండు రోజుల పాటు జరిగిన ఈ సమావేశాలు ఎటువంటి ఫలితం తేలకుండానే ముగిశాయి. చర్చలు విఫలమవడానికి పాకిస్థాన్ బాధ్యతారహిత వైఖరే కారణమని ఆఫ్ఘనిస్థాన్‌లోని తాలిబన్ పాలకులు తీవ్ర ఆరోపణలు చేశారు. దీంతో ఇరు దేశాల మధ్య ఘర్షణలు కొనసాగే సూచనలు కనిపిస్తున్నాయి. శనివారం ఉదయం తాలిబన్ ప్రభుత్వ అధికార ప్రతినిధి జబిహుల్లా ముజాహిద్ సోషల్ మీడియాలో ఒక ప్రకటన విడుదల చేశారు. "ఈ చర్చల్లో పాకిస్థాన్ తన భద్రతా వైఫల్యాలన్నింటినీ ఆఫ్ఘనిస్థాన్‌పై నెట్టే ప్రయత్నం చేసింది. అదే సమయంలో ఆఫ్ఘన్ భద్రతకు గానీ, తమ సొంత భద్రతకు గానీ

➤ మిగతా 2వ పేజిలో..

## జూబ్లీహిల్స్ ఉపఎన్నికపై పోలీసుల ప్రత్యేక ఆంక్షలు

- మద్యం దుకాణాలు, హెటళ్లు మూసివేత
- నియోజకవర్గం పరిధిలో 144 సెక్షన్ విధింపు

హైదరాబాద్,నవంబర్8అక్షరం న్యూస్)
జూబ్లీహిల్స్ శాసనసభ నియోజకవర్గ ఉపఎన్నికను పురస్కరించుకుని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ కీలక ఆదేశాలు జారీ చేశారు. పోలింగ్, ఓట్ల లెక్కింపు ప్రక్రియలు ప్రశాంత వాతావరణంలో సజావుగా జరిగేందుకు వీలుగా నియోజకవర్గ వ్యాప్తంగా కఠిన ఆంక్షలు విధిస్తున్నట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా 144 సెక్షన్ అమలు చేస్తున్నట్లు



➤ మిగతా 2వ పేజిలో..





## రాష్ట్రంలో రహదారులకు మహర్దశ

**రూ.60,799 కోట్లతో రోడ్ల నిర్మాణం..మంత్రి కోమటిరెడ్డి వెల్లడి**

హైదరాబాద్,నవంబర్ 8 : రాష్ట్ర వ్యాప్తంగా రహదారులకు మహర్దశ ప ట్టనుందని మంత్రి కోమటిరెడ్డి అన్నారు. వీటి నిర్మాణానికి సర్కార్ శ్రీకారం చుట్టింది. దాదాపు రూ.60,799 కోట్లతో రోడ్లను నిర్మించాలని నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు నిధుల మంజూరు సర్కార్

➤ మిగతా 2వ పేజిలో..

# విమానాశ్రయాల్లో గందరగోళ పరిస్థితులు

మొదటిపేజీ తరువాయి...

పట్టారు. దీంతో ఎయిర్‌పోర్ట్‌లో ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది. శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి కౌలాలంపూర్, వియత్నాం, గోవా వెళ్లే విమానాలను అర్ధాంతరంగా రద్దు చేశారు. సాంకేతిక కారణాలతో ఈ చర్యలు తీసుకున్నట్టు అధికారులు చెబుతున్నారు. ఢిల్లీ, ముంబై, శివమొగ్గ వెళ్లే విమానాలను కూడా రద్దు చేశారు. దీనికి మాత్రం అక్కడ ఏటీసీ వ్యవస్థ సరిగా పనిచేయకపోవడంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్టు చెబుతున్నారు. అర్ధరాత్రి వేళలో ఇలా నిర్ణయం తీసుకోవడంతో ప్రయాణికులు ఆందోళన చేపట్టారు. ఎందుకు ఇలాంటి పని చేశారని సిబ్బందిని ప్రశ్నిస్తే రూడ్‌గా సమాధానం చెప్పారని మండిపడ్డారు. గంటల తరబడి ఎదురు చూస్తున్నా వారి నుంచి సరైన స్పందన రాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు ఢిల్లీలోని ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్సాంకేతిక సమస్య పరిష్కారమైందనివిమాన కార్యకలాపాలు సాధారణ స్థితికి చేరుకుంటున్నాయని ఢిల్లీ విమానాశ్రయ అథారిటీ ప్రకటించింది. పరిస్థితి ఇప్పుడు సాధారణ స్థితికి చేరుకుంటుందని అందులో పేర్కొంది. ఢిల్లీ విమానాశ్రయ అథారిటీ ఇచ్చిన ప్రకటనలో ఇలా ఉంది , "ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ విమాన ప్రణాళిక ప్రక్రియకు సహాయపడే ఆటోమేటిక్ మెసేజ్ స్విచింగ్ సిస్టమ్ ను ప్రభావితం చేసే సాంకేతిక సమస్య క్రమంగా మెరుగుపడుతోంది. ఢిల్లీ విమానాశ్రయంలో విమాన కార్యకలాపాలు సాధారణ స్థితికి చేరుకుంటున్నాయి. సంబంధిత అధికారులందరూ అసౌకర్యాన్ని తగ్గించడానికి పనిచేస్తున్నారు. తాజా విమాన సంబంధిత సమాచారం కోసం ప్రయాణీకులు తమ విమానయాన సంస్థతో సన్నిహితంగా ఉండాలని సూచించారు." గురువారం రాత్రి నుంచి శుక్రవారం ఉదయం వరకు ఢిల్లీ విమానాశ్రయంలో 800 కంటే ఎక్కువ విమానాలు ప్రభావితమయ్యాయి. సాంకేతిక సమస్య కారణంగా మూసివేశారు.

# బీహార్‌లో ఎన్నికల ఫలితాల తర్వాతే నిర్ణయం

### హంగ్ అసెంబ్లీ ఏర్పడితేనే పొత్తుపై ఆలోచిస్తా

### ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ వెల్లడి

**హైదరాబాద్,నవంబర్8** బీహార్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత, ఒకవేళ హంగ్ అసెంబ్లీ ఏర్పడితేనే మహాకూటమితో కలిసే విషయంపై నిర్ణయం తీసుకుంటామని ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ స్పష్టం చేశారు. ప్రస్తుతం తమ పూర్తి దృష్టి తమ అభ్యర్థులను గరిష్ఠ సంఖ్యలో గెలిపించడంపైనే ఉందని ఆయన తెలిపారు. ఎన్డీటీవీకి ఇచ్చిన 'వాక్ ది టాక్' ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. "నవంబర్ 14న ఏం జరుగుతుందో నాకు తెలియదు. ఒకవేళ హంగ్ ఏర్పడితే, అప్పుడు కచ్చితంగా స్పందిస్తాం. మా కూటమి అభ్యర్థులు వీలైనన్ని ఎక్కువ స్థానాల్లో గెలిచేలా చూడటమే మా ప్రయత్నం. ఫలితాలు వచ్చినప్పుడు బీహార్ ప్రజల తీర్పు ఎలా ఉందో చూస్తాం" అని ఒవైసీ వివరించారు. బీహార్‌లోని ప్రతిపక్ష కూటమిలో ఆర్జేడీ, కాంగ్రెస్, వామపక్షాలు ప్రధాన భాగస్వాములుగా ఉండగా, ఎన్డీఏలో బీజేపీ, జేడీయూ, లోక్ జనశక్తి పార్టీ (రామ్ విలాస్), హిందుస్థానీ అవామ్ మోర్చా, రాష్ట్రీయ లోక్ మోర్చా పార్టీలు ఉన్నాయి. 2020 బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎంఐఎం 19 స్థానాల్లో పోటీ చేసి, ముస్లిం జనాభా అధికంగా ఉండే సీమాంచల్ ప్రాంతంలో ఐదు స్థానాలు గెలుచుకుంది. అయితే, ఆ తర్వాత నలుగురు ఎమ్మెల్యేలు ఆర్జేడీలో చేరిపోయారు. ఈసారి ఎంఐఎం 25 మంది అభ్యర్థులను బరిలోకి దించింది. తమ పార్టీ బీజేపీకి 'బీ-టీమ్' అని ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలను అసదుద్దీన్ ఒవైసీ తీవ్రంగా ఖండించారు. ఆ పార్టీలు ఆత్మపరిశీలన చేసుకోవాలని హితవు పలికారు.

# సిరీస్ నెగ్గిన సూర్య సేన

చేసుకుంది.బ్రిస్బేన్‌లోని చారిత్రాత్మక గబ్బా స్టేడియంలో సిరీస్‌లో కీలకమైన 5వ %ు20×% మ్యాచ్‌లో టాస్ నెగ్గిన ఆస్ట్రేలియా కెప్టెన్ బౌలింగ్ ఎంచుకున్నాడు. దాంతో భారత్ ఫస్ట్ బ్యాటింగ్ కు దిగింది. ఓపెనర్లు శుభ్‌మన్ గిల్, అభిషేక్ శర్మ భారత ఇన్నింగ్స్‌ను ప్రారంభించారు. కచ్చితంగా సిరీస్ నెగ్గాలన్న కసితో విధ్వంసకర ఓపెనర్ అభిషేక్ శర్మ, వైస్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ ఆసీస్ బౌలర్లను ఎదుర్కొని బ్యాట్‌లు ఝుళిపించడం ప్రారంభించారు. తొలి రెండు ఓవర్లలో 19 పరుగులు చేసిన ఓపెనర్లు, నాలుగు ఓవర్లలోనే స్కోరు 47కి తీసుకెళ్లారు. ఐదవ ఓవర్ కొనసాగుతుండగా వర్షం మొదలైంది. ఆ ఓవర్లో చివరి బంతి వేయడానికి ముందు భారీ వర్షం కారణంగా ఆట తాత్కాలికంగా నిలిపివేశారు. దాదాపు రెండు గంటల 15 నిమిషాల పాటు మ్యాచ్ తిరిగి ప్రారంభం కాకపోవడంతో, నిర్వహించే అవకాశం లేదని సిరీస్ లో కీలకమైన చివరి టీ20 మ్యాచ్ రద్దు చేసినట్లు ప్రకటించారు. ఈ టీ20 సిరీస్‌లోని మొదటి మ్యాచ్ కూడా వర్షం కారణంగా రద్దు కావడం తెలిసిందే. 161.38 స్ట్రైక్ రేటుతో 163 పరుగులు చేసిన భారత ఓపెనర్ అభిషేక్ శర్మ ప్లే ఆఫ్ ద సిరీస్‌గా నిలిచాడు. సిరీస్ లో అతడి అత్యధిక స్కోరు 68. శుభ్‌మన్ గిల్ సారథ్యంలో భారత్ ఇటీవల వన్డే సిరీస్ కోల్పోయింది. అయితే టీ20 సిరీస్ నెగ్గాలని ఆశించిన సూర్యకుమార్ యాదవ్ సేనకు ఊరట లభించింది. వన్డే సిరీస్ ఓటమికి టీ20 సిరీస్ గెలుపుతో టీమిండియా ప్రతీకారం తీర్చుకుంది. ఆస్ట్రేలియాతో గబ్బాలో ఐదవ టీ20 మ్యాచ్ జరగాల్సి ఉండగా.. కేవలం 4.5 ఓవర్లు మాత్రమే ఆట సాధ్యం కావడంతో మ్యాచ్ రద్దు చేశారు. భారీ వర్షం కారణంగా ఆస్ట్రేలియాకు కీలకమైన చివరి టీ20 రద్దు అయింది. దాంతో చివరి మ్యాచ్ రద్దయిన భారత్ 2-1 తేడాతో ఆస్ట్రేలియాపై టీ20 సిరీస్ సాధించింది. తొలి టీ20 వర్షార్పణం కాగా, రెండవ టీ20 మ్యాచ్ లో ఆస్ట్రేలియా 4 వికెట్ల తేడాతో విజయం సాధించింది. 3వ %జ%20 మ్యాచ్ లో ఇండియా 5 వికెట్లతో విజయం సాధించింది. నాల్గవ %జ%20 మ్యాచ్ లోనూ భారత్ గెలుపొందింది. బ్రిస్బేన్ లోని గబ్బాలో 5వ టీ20 మ్యాచ్ సైతం వర్షార్పణం కావడంతో సిరీస్ భారత్ సొంతం చేసుకుంది. కాగా ఈ మ్యాచ్‌లో ఆస్ట్రేలియా టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది.

# ఈసీ ఏకపక్షంగా వ్యవహరిస్తోంది

మొదటిపేజీ తరువాయి...

అవగాహన కల్పించేందుకు రాహుల్ గాంధీ బిహార్‌లో ప్రారంభించిన 'ఓటు అధికార్ ర్యాలీ' బీజేపీలో వణుకు పుట్టించిందని మహేష్ గౌడ్ అన్నారు. హర్యానాలో అనుసరించిన ఫార్ములాను ఉపయోగించి బీజేపీ ఇప్పుడు బీహార్‌లో గెలవాలని ప్రయత్నిస్తోందని ఆయన విమర్శించారు. గతంలో జూబ్లీ హిల్స్ నియోజకవర్గంలో పక్క జిల్లాల ఓటర్లను నమోదు చేసి, బీజేపీ సహకారంతో బీఆర్ఎస్ గెలిచిన ఉదాహరణను ప్రజలు గుర్తుంచుకోవాలన్నారు. హర్యానా, మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల్లో జరిగిన ఓటు చోరీలను ప్రజలు అర్థం చేసుకోవాలని మహేష్ కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు. "ఇందిరా గాంధీ ఏనాడు అవకతవకలకు పాల్పడలేదు. ఓటు హక్కును కాలరాసే హక్కు ఎవరికీ లేదు" అని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఏఐసీసీ ఇంచార్జీ మీనాక్షి నటరాజన్, అల్లం భాస్కర్, హనుమంతు రావు, లింగం యాదవ్, గజ్జి భాస్కర్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలలో పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ను పెద్ద మెజారిటీతో గెలిపించవలసిన బాధ్యత మన అందరి పైన ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. నవీన్ యాదవ్ గెలుపు కోసం మీ ప్రార్థనా మందిరాలలో ప్రత్యేకంగా ప్రార్థనలు చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కోసం ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ఈ క్యాబినెట్ మొత్తం కట్టుబడి ఉందన్నారు. తెలంగాణ సమాజ హితం కోసం ప్రజా ప్రభుత్వం శక్తి వంచన లేకుండా కృషి చేస్తుందని, ఎటువంటి సమస్య వచ్చినా పరిష్కరించేందుకు ప్రజా ప్రభుత్వం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందన్నారు. మొత్తం సమాజం అభివృద్ధి కోసం కృషి చేస్తున్న ఈ ప్రజా ప్రభుత్వాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత, అరచేతుల్లో పెట్టి రక్షించుకోవాల్సిన కర్తవ్యం ప్రజలపై ఉందన్నారు. నవీన్ యాదవును గెలిపించి ఈ ప్రభుత్వాన్ని దీవించి ముందుకు నడిపించాల్సిన బాధ్యత ఓటర్లపైనే ఉందన్నారు.

# పాకిస్థాన్, ఆఫ్ఘనిస్థాన్ మధ్య ఘర్షణలు

మొదటిపేజీ తరువాయి...

బాధ్యత వహించడానికి ఎలాంటి సుముఖత చూపలేదు. పాక్ అనుసరించిన బాధ్యతారహితమైన, సహకరించని వైఖరి వల్లే చర్చలు విఫలమయ్యాయి" అని ఆయన పేర్కొన్నారు. మరోవైపు, పాకిస్థాన్ కూడా చర్చల్లో ఎలాంటి పురోగతి లేదని శుక్రవారమే అంగీకరించింది. అంతర్జాతీయ సమాజానికి ఇచ్చిన హామీ మేరకు తాలిబన్లు ఉగ్రవాదాన్ని అరికట్టడంలో విఫలమయ్యారని పాక్ ఆరోపిస్తోంది. ముఖ్యంగా, తమ దేశంలో అనేక దాడులకు పాల్పడుతున్న తెహ్రీక్-ఇ-తాలిబన్ పాకిస్థాన్ (టీటీపీ) ఉగ్రవాదులకు ఆఫ్ఘన్ ప్రభుత్వం ఆశ్రయం కల్పిస్తోందని ఇస్లామాబాద్ ఆరోపిస్తోంది. అయితే ఈ ఆరోపణలను తాలిబన్లు ఖండించారు. ఏ దేశంపైనా దాడికి తమ భూభాగాన్ని ఉపయోగించుకోనివ్వబోమని, అదే సమయంలో తమ సార్వభౌమత్వానికి భంగం కలిగించే చర్యలను గట్టిగా ప్రతిఘటిస్తామని వారు స్పష్టం చేశారు. గత కొన్ని నెలలుగా ఇరు దేశాల సరిహద్దుల్లో ఘర్షణలు తీవ్రమయ్యాయి. అక్టోబర్ ప్రారంభం నుంచి జరిగిన దాడుల్లో ఆఫ్ఘన్ వైపు 50 మంది పౌరులు మరణించారని, 447 మంది గాయపడ్డారని ఐక్యరాజ్యసమితి తెలిపింది. మరోవైపు, తాలిబన్ల దాడుల్లో 23 మంది సైనికులు మరణించారని, 29 మంది గాయపడ్డారని పాక్ సైన్యం ప్రకటించింది. చర్చలు విఫలమవడంతో మధ్యవర్తిత్వం వహించిన ఖతార్, టర్కీలకు పాకిస్థాన్ కృతజ్ఞతలు తెలుపుతూనే, తమ ప్రజలను, సార్వభౌమత్వాన్ని కాపాడుకోవడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది.

# రియాజ్ ఎన్‌కౌంటర్ ఫేక్

### రియాజ్‌ది ఎన్‌కౌంటర్ కాదు లాకప్‌డెత్

### పోలీసులే రియాజ్ కొట్టి చంపేశారు

### ఎన్‌కౌంటర్‌గా కట్టుకథలు అల్లుతున్నారు

### ఘటనపై సమగ్ర విచారణ జరిపించండి

### పోలీసులపై రియాజ్ ఫ్యామిలీ ఆరోపణలు

**హైదరాబాద్,నవంబర్8** తెలంగాణలో సంచలనం సృష్టించిన రియాజ్ ఎన్‌కౌంటర్ కేసు మరో మలుపు తిరిగింది. ఇది కచ్చితంగా ఫేక్ ఎన్‌కౌంటర్ అని రియాజ్ ఫ్యామిలీ ఆరోపిస్తోంది. ఆయన్ని కాల్చేసి తర్వాత ఎన్‌కౌంటర్‌గా కట్టుకథలు అల్లుతున్నారని విమర్శిస్తున్నారు. ప్రమోద్‌ను కూడా హత్య చేసింది రియాజ్ కాదని అనుమానం వ్యక్తం చేశారు. కానిస్టేబుల్ ప్రమోద్ హత్యపై లోతుగా విచారణ జరపాలని డిమాండ్ చేస్తున్నారు. కానిస్టేబుల్ ప్రమోద్‌ను నిజంగా హత్య చేసిన వాడిని అరెస్ట్ చేసి.. ప్రమోద్ కుటుంబానికి న్యాయం చేయాలని అంటున్నారు. రియాజ్ కుటుంబంపై ఇప్పటికి వేధింపులు జరుగుతున్నాయని... ఆ కుటుంబంలోని చిన్న పిల్లలను రోడ్ల మీద వేధిస్తున్నారని... దీనిపై వాళ్ళకు న్యాయం జరగాలి అభ్యర్థిస్తున్నారు. మొత్తం కేసులో ఆసిఫ్ పాత్ర ఉందని రియాజ్ కుటుంబ సభ్యులు అనుమాన పడుతున్నారు. అతనిపై లోతుగా విచారణ చేయాలన్నారు. ఈ బూటకపు ఎన్‌కౌంటర్‌లో భాగమైన పోలీసులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. పోలీసులకు తాము వ్యతిరేకం కాదని ఈ ఎన్‌కౌంటర్‌ను కొందరు పోలీసులు కుట్రపూరితంగా చేశారని మండిపడుతున్నారు. సీబీఐతో విచారణ జరిపించాలని తెలంగాణ ప్రభుత్వానికి అభ్యర్థించామని వారు వినకపోయే సరికి జాతీయ స్థాయిలో పోరాడుతున్నామని అన్నారు. మీడియాతో మాట్లాడిన సందర్భంగా రియాజ్ తల్లి భావోద్వేగానికి గురయ్యారు. "నా కొడుకు మెడ విరిచేశారు. పొట్టలో నుంచి పేగులు బయటకు వచ్చాయి. దారుణంగా చంపేశారు. నా కొడుకు నిజంగా హంతకుడు అయితే ఆ ఆధారాలు చూపించండి. నాకు మనశ్శాంతిగా ఉంటుంది. ఏ తల్లికైన కొడుకు కొడుకేగా.. నా కొడుకుకు జరిగినట్లు ఎవరికి జరగకూడదు. నా కొడుకు చనిపోయినప్పుడు, అంతిమ యాత్రలో తీసుకెళ్తుంటే పటాకులు కాల్చి సంబరాలు చేసుకున్నారు. నా కొడుకు అంతిమ యాత్రలో పోలీసులు వచ్చి ఎక్కడా ఆగనివ్వకుండా పంపించేశారు. శ్మశాన వాటికలో అంత్యక్రియలు చేస్తుంటే, ఇక్కడ చేయకూడదు అని వెళ్లగొట్టారు. ఎవరి కొడుకుకైనా ఇలాంటి పరిస్థితి రాకూడదు." అని కంటతడి పెట్టుకున్నారు. రియాజ్ ఎన్‌కౌంటర్ ఘటనపై సోషల్ యాక్టివిస్ట్ మాట్లాడుతూ... రియాజ్ ఒక పోలీస్ అధికారిని నిజంగా చంపితే అతను నిజామాబాద్‌లో ఉంటాడా.. వాళ్ళ ఫ్యామిలీని తీసుకొని పారిపోడా? పోలీసులు తన కుటుంబాన్ని హింసిస్తున్నారని రియాజ్ తానే స్వయంగా లొంగిపోయాడు. లొంగిపోయిన తరువాత పోలీసులు అతనిపై థర్డ్ డిగ్రీ ప్రయోగించి, చిత్రహింసలు పెట్టారు. అతను కస్టడీలోనే చనిపోయాడు. రియాజ్ చనిపోయాక అతన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లి, 407 ఖైదీల రూంలో పెట్టారు, 4వ ఫ్లోర్‌లో ఉన్న రోగులు అందరిని ఖాళీ చేయించారు. చేతులు కట్టేసి ఉంటాయి.. రియాజ్ మెడ విరిగిపోయింది, శరీరం మీద తీవ్ర గాయాలు ఉన్నాయి. అలాంటి మనిషి పోలీసులను ఎదిరించి గన్ లాక్కుంటాడా?. అలా చెప్పి, పోలీసుల ఉన్నతాధికారుల సమక్షంలో మృతదేహానికి మూడు బుల్లెట్లను కాల్చారు. రియాజ్ కస్టడీలో బతికే ఉంటే ఆసుపత్రికి తీసుకెళ్లినప్పుడు నడుచుకుంటునో, వీల్ చైర్‌లోనో తీసుకెళ్తారు కదా.. ఆ సీసీటీవీ ఫుటేజ్ చూపించడం లేదు. మృతదేహం చూశాక అతని మెడ ఊగిపోతోంది, ముక్కు విరిగిపోయింది, పెదాలు పగిలిపోయాయి. దీనిపై సీబీఐ ఎంక్వేరీ వేసి నిజానిజాలు బయటకు చెప్పాలి. అని అన్నారు.

# నల్గొండ జిల్లాలో ఘోర ప్రమాదం..

**నల్గొండ, నవంబర్8** తెలంగాణలోని నల్గొండ జిల్లాలో ఈ ఉదయం పెను ప్రమాదం తప్పింది. వేగంగా వెళ్తున్న ఓ ఇన్నోవా కారు అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొని బోల్తా పడింది. క్షణాల్లోనే కారులో మంటలు చెలరేగి పూర్తిగా దగ్ధమైంది. అయితే, అదృష్టవశాత్తు కారులో ప్రయాణిస్తున్న ఎనిమిది మంది సురక్షితంగా బయటపడటంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. వివరాల్లోకి వెళితే.. చిట్యాల మండలం గుండ్రాంపల్లి వద్ద హైదరాబాద్-విజయవాడ 65వ జాతీయ రహదారిపై ఈ ఘటన చోటుచేసుకుంది. ఓ ఇన్నోవా కారు యూటర్న్ తీసుకునే క్రమంలో అదుపుతప్పి డివైడర్‌ను బలంగా ఢీకొట్టింది. ఆ వేగానికి కారు రోడ్డుపైనే పల్టీలు కొట్టింది. వెంటనే ఇంజిన్‌లో మంటలు చెలరేగి కారు మొత్తానికి వ్యాపించాయి. ఏం జరుగుతుందో తెలుసుకునే లోపే ప్రయాణికులు అప్రమత్తమై కారులో నుంచి బయటకు దూకేశారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని మంటలను ఆర్పివేశారు. కానీ, అప్పటికే కారు పూర్తిగా కాలి బూడిదైంది. ఈ ప్రమాదం కారణంగా జాతీయ రహదారిపై వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. కారును రోడ్డుపై నుంచి తొలగించే వరకు భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# రాష్ట్రంలో రహదారులకు మహర్దశ

మొదటిపేజీ తరువాయి...

ఆమోద ముద్ర వేసింది. రహదారుల నిర్మాణానికి నిధుల మంజూరు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కలకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు. తెలంగాణ చరిత్రలో ఎన్నడూ లేని రికార్డుగా అభివర్ణించారు. మౌలిక సదుపాయాల అభివృద్ధితో తెలంగాణ బహుళజాతి సంస్థల కేంద్రంగా మారబోతోందని తెలిపారు. హైదరాబాద్ ? విజయవాడ హైవే విస్తరణకు రూ.10,400 కోట్లు కేటాయించడం జరిగిందని... దీనిని ఎనిమిది లైన్లుగా మార్పు చేయనున్నట్లు తెలిపారు. అలాగే ఆర్ఆర్ఆర్ నిర్మాణానికి రూ.36,000 కోట్లు మంజూరు అయ్యిందని.. ఇది రాష్ట్రానికి గేమ్‌చేంజర్ ప్రాజెక్ట్ అని వెల్లడించారు. రహదారులు లేని గ్రామాల్లో కొత్త రోడ్లు, సింగిల్ రోడ్ల స్థానంలో డబుల్ రోడ్లు నిర్మించనున్నట్లు తెలిపారు. హెచ్ఏఎమ్ ప్రాజెక్ట్ కోసం రూ. 11,399 కోట్లు కేటాయించడం జరిగిందని.. ఇందు కోసం త్వరలోనే టెండర్లను పిలువనున్నట్లు చెప్పారు. మన్ననూరు ? శ్రీశైలం ఎలివేటెడ్ కారిడార్ 52 కిలోమీటర్ల మేర రోడ్ల నిర్మాణానికి రూ. 8,000 కోట్లు కేటాయించడం జరిగిందని... అలాగే ఫ్యూచర్ సిటీ? అమరావతి-బందరు పోర్ట్ గ్రీన్ ఫీల్డ్ హైవేకు రూ.20,000 కోట్లు కేటాయించినట్లు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వెల్లడించారు.

# జూబ్లీహిల్స్ ఉపఎన్నికపై పోలీసుల ప్రత్యేక ఆంక్షలు

మొదటిపేజీ తరువాయి...

స్పష్టం చేశారు. ఉపఎన్నిక పోలింగ్ సందర్భంగా ఈ నెల 9వ తేదీ (ఆదివారం) సాయంత్రం 6 గంటల నుంచి 11వ తేదీ (మంగళవారం) సాయంత్రం 6 గంటల వరకు నియోజకవర్గం పరిధిలోని అన్ని మద్యం దుకాణాలు, హోటళ్లు, రెస్టారెంట్లు, క్లబ్బులను పూర్తిగా మూసివేయాలని ఆదేశించారు. ఓట్ల లెక్కింపు జరగనున్న 14వ తేదీ ఉదయం 6 గంటల నుంచి 15వ తేదీ సాయంత్రం 6 గంటల వరకు ఈ ఆంక్షలు మళ్లీ అమల్లో ఉంటాయని వివరించారు. పోలింగ్ రోజున పోలింగ్ కేంద్రాలకు 200 మీటర్ల పరిధిలో ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది గుమిగూడటంపై నిషేధం విధించారు. అదేవిధంగా, ఓట్ల లెక్కింపు పూర్తయ్యే వరకు బహిరంగ ప్రదేశాల్లో, రహదారులపై టపాసులు పేల్చడం, విజయోత్సవ ర్యాలీలు నిర్వహించడం వంటి వాటిపై నిషేధం ఉంటుందని తెలిపారు. పోలీసు ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని సీపీ సజ్జనార్ హెచ్చరించారు.

# రాష్ట్రంలో పెరుగుతున్న చలితీవ్రత

మొదటిపేజీ తరువాయి...

ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయి. ఇక, కొమురంభీమ్ ఆసిఫాబాద్, నిర్మల్, జగిత్యాల, నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, కామారెడ్డి, మెదక్, సిద్ధిపేట, సంగారెడ్డి, వికారాబాద్, రంగారెడ్డి, హైదరాబాద్?, మహబూబ్?నగర్?, నారాయణపేట, నాగర్ ?కర్నూల్?, యాదాద్రి భువనగిరి, జనగామ, పెద్దపల్లి జిల్లాల్లో చలి తీవ్రత ఎక్కువైంది. హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు పడిపోయాయి. రాజేంద్రనగర్‌లో 15.3, హెచ్‌సీయూలో 15.3, బీహెచ్ఈఎల్ 15.5, మల్కాజిగిరి 15.7, కుత్బుల్లాపూర్ 15.7, గచ్చిబౌలి 15.9, మారేడ్‌పల్లి 16, ఆర్సీపురం 16.1, బేగంపేట 16.4, నేరేడ్‌మెట్ 17.1, అల్వాల్ 17.1, కార్వాన్ 17.5 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదయింది. కాగా, ఈ నెల 9న మరింత తకువ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉన్నది.

# మహారాష్ట్రలో భారీ కుంభకోణం!?

### మంత్రి ప్రతాప్ సర్‌నాయక్‌పై ప్రతిపక్షాల ఆరోపణలు

**భయాందర్, నవంబర్8** మహారాష్ట్రలో రాష్ట్ర మంత్రి ప్రతాప్ సర్‌నాయక్ రూ. 200 కోట్ల విలువైన భూమిని రూ. 3 కోట్లకే దక్కించుకున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ కుమారుడు పార్థ్ పవార్ భూకుంభకోణం కేసు ఇప్పటికే రాజకీయంగా తీవ్ర దుమారం రేపుతుండగా, తాజాగా రాష్ట్ర మంత్రిపై వచ్చిన ఆరోపణలు సంచలనంగా మారాయి. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ నాయకుడు విజయ్ వడెట్టివార్ విలేకరులతో మాట్లాడుతూ, ప్రతాప్ సర్‌నాయక్ మీరా భయాందర్‌లో దాదాపు రూ. 200 కోట్ల విలువైన నాలుగు ఎకరాల భూమిని రూ. 3 కోట్లకే కొనుగోలు చేశారని ఆరోపించారు. ఆ స్థలలోనే ఆయన ఓ విద్యా సంస్థను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ ఆరోపణలపై మహారాష్ట్ర రెవెన్యూమంత్రి చంద్రశేఖర్ బవాంకులే స్పందించారు. ఈ విషయం గురించి తాను కూడా విన్నానని, కానీ దీనిపై ఎవరి దగ్గరి నుంచి ఫిర్యాదులు అందలేదని తెలిపారు. ప్రతిపక్షాలు తమకు ఫిర్యాదు చేయడం మానేసి, మీడియా ముందుకు వచ్చి ఆరోపణలు చేసేందుకే సమయం కేటాయిస్తున్నాయని విమర్శించారు. ఈ భూమికి సంబంధించి ఏదైనా ఫిర్యాదు అందితే తప్పకుండా చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. ఇదిలా ఉండగా, రూ. 18,000 కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని అజిత్ పవార్ కుమారుడు పార్థ్ పవార్‌కు చెందిన సంస్థకు రూ. 300 కోట్లకే విక్రయించినట్లు కాంగ్రెస్ ఆరోపించింది. రాష్ట్ర ప్రభుత్వం ఈ అంశంపై దర్యాప్తునకు ఒక బృందాన్ని ఏర్పాటు చేసింది. దోషులుగా తేలిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ హెచ్చరించారు. ఈ నేపథ్యంలో మంత్రిపై కూడా ఆరోపణలు రావడం గమనార్హం.

# బెంజ్ ఉన్నా గంజికే కనెక్ట్ అయ్యా

బెంజ్‌లో తిరిగినా గతాన్ని మరిచిపోవద్దు

టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి

**హైదరాబాద్,నవంబర్8** బెంజ్ కారులో తిరిగే స్థోమత ఉన్నప్పటికీ తాను గంజికే కనెక్ట్ అయిన వ్యక్తినని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. ఒకప్పుడు గంజి తాగిన వాళ్లు ఆ తర్వాత కారులో తిరుగుతూ తాము గతంలో గడిపిన జీవితాన్ని మరిచిపోతున్నారని ఆయన అన్నారు. శనివారం సంగారెడ్డిలో ఒక కార్యక్రమంలో పాల్గొన్న ఆయన తన మిత్రులతో సరదాగా మాట్లాడుతూ, దేశం, రాష్ట్రంలో ఇది పెద్ద సమస్యగా మారిందని ఆయన అన్నారు. గంజి తాగి బతికిన వాళ్లు బెంజ్‌లో తిరిగినప్పటికీ గతాన్ని మరిచిపోకూడదని ఆయన అన్నారు.

# సాయుధ పోరాట యోధుడు భీమిరెడ్డి నరసింహారెడ్డి ఎస్సారెస్పీ రెండో దశ కాలువకు పేరు పెట్టాలి

**●ఎం సి పి ఐ యు పార్టీ డిమాండ్**

మహబూబాబాద్ /కేసముద్రం /నవంబర్ 8 /అక్షరం న్యూస్

:-కేసముద్రం మండలం వ్యవసాయ మార్కెట్ యార్డులో ఈనెల 19వ తేదీన ఇందిరాపార్క్ వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయండి అని కరపత్రాలు ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా మహబూబాబాద్ ఎం సి పి ఐ యు పార్టీ జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న మాట్లాడుతూ మహనీయుడు తెలంగాణ సాయుధ పోరాట యోధుడు భీమిరెడ్డి నరసింహారెడ్డి చరిత్ర ఈ భూమి ఉన్నంతవరకు ఉంటుందని అన్నారు.తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం చరిత్రను కనుమరుగు చేయాలనుకోవడం సమంజసం కాదని ఆయన అన్నారు.భీమ్ రెడ్డి నరసింహారెడ్డి ఉన్నతమైన కుటుంబంలో జన్మించినప్పటికీ వెట్టి చాకిరి,బండ్ల ముందు పరిగెత్తే బడుగు జీవుల కొరకు తన జీవితాన్ని ధారబోసిన అగ్ని కణం భీమ్ రెడ్డి అని ఆయన అన్నారు.స్వాతంత్ర పోరాట యోధుడు తెలంగాణ సాయుధ పోరాట మొదలు నుండి చివరి వరకు వెనుదిరిగని వీరుడు ఆయనే

భీమ్ రెడ్డి నరసింహారెడ్డి అని ఆయన అన్నారు.చాకలి ఐలమ్మ కౌలు చేసుకుంటున్న పొలం ధాన్యాన్ని ఇసునూరి దొర భూస్వామి గుండాలు ఐలమ్మ పొలం ధాన్యాన్ని అక్రమంగా తీసుకుపోతుంటే భీమ్ రెడ్డి,ఓంకార్ దళం అడ్డుకొని ధాన్యం బస్తా తన భుజం మీద పెట్టుకొని ఇంటికి చేర్చిన ధైర్యశాలి భీమ్ రెడ్డి నరసింహారెడ్డి అని ఆయన అన్నారు.తెలంగాణ భూస్వాములు,కాసిం రాజ్వీ రజాకార్లు నవాబ్ సైన్యాలు ప్రజలపై చేస్తున్న ఆగడాలను ఎదిరించిన మహనీయుడని అన్నారు .భీమ్ రెడ్డి నరసింహారెడ్డి



తెలంగాణ రాష్ట్రంలో తాగునీరు, సాగునీరు లేక కరువు ప్రాంతంగా మారిన దృశ్యాలను పార్లమెంటులో శాసనసభల్లో ప్రభుత్వాలని నిలదీసి ఉమ్మడి నల్గొండ, ఖమ్మం, వరంగల్ జిల్లాల్లో రెండో దశ ఎస్సారెస్పీ కాలువ ద్వారా తాగునీరు, సాగునీరు అందించాలని పోరాటం చేసి సాధించిన నాయకుడు భీమ్ రెడ్డి నరసింహారెడ్డి. రెండో దశ కాలువ ద్వారా నాలుగు లక్షల 35 వేల ఎకరాల భూమికి సాగునీరు అందే విధంగా అప్పటి ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి చేత శంకుస్థాపన మైలారం వద్ద ప్రారంభోత్సవం చేయించిన భీమ్ రెడ్డి నరసింహారెడ్డి పోరాట ఫలితము కరువు కాటకాలు లేని రాష్ట్రంగా రైతుల బాగు కొరకు కృషి చేసిన మహనీయుడు అని ఆయన అన్నారు.ఏ పోరాటం చేయని రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి పేరును ఎస్సారెస్పీకి ఎట్లా పెడతారు.చరిత్రను కనుమరుగు చేయాలనుకుంటే కాంగ్రెస్ ప్రభుత్వం చరిత్ర హీనమై మిగిలిపోతారని అని ఆయన అన్నారు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం వాస్తవాలు తెలుసుకొని ఇప్పటికైనా రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి పేరుతో ఇచ్చిన జీవోను క్యాబినెట్ ఉపసంహరించాలని డిమాండ్ చేసినారు.భీమ్ రెడ్డి నరసింహారెడ్డి రెండో దశ పేరు పెట్టాలి. సూర్యాపేట జిల్లాకు బిమిరెడ్డి సూర్యాపేట జిల్లాగా మార్చాలి. హైదరాబాదు నడి ఒడ్డున ట్యాంక్ బండ్ వద్ద భీమ్ రెడ్డి విజ్ఞాన భవనాన్ని,భీమ్ రెడ్డి శృతి వనాన్ని నిర్మించాలని డిమాండ్ చేసినారు. ఈనాటి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు .ఎం సి పి ఐ యు పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బుల్లోజు రామ్మోహన్ చారి, ఏఐసిటియు కార్మిక సంఘం నాయకులు నేరడ వీరస్వామి, దుగ్గిరాల వెంకన్న, వల్లందాస్ పుష్ప తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన అల్లం వినోద్ రెడ్డి

**● బొకే, స్వీట్ ఇచ్చి శాలువాతో తో ఎమ్మెల్యేను సన్మానించిన విజ్జన్న యువసేన అధ్యక్షులు అల్లం**



పెద్దపల్లి టౌన్ నవంబర్ 8 అక్షరం న్యూస్

పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు పుట్టినరోజు సందర్భంగా విజ్జన్న యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు అల్లం వినోద్ రెడ్డి శనివారం ఎమ్మెల్యేను హైదరాబాదులో కలిసి పుష్పగుచ్ఛం అందించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే స్వీటు తినిపించి శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా అల్లం వినోద్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే విజ్జన్న మరెన్నో పదవులు అలంకరించి, దేవుడి దయతో జీవించాలని ఆకాంక్షించారు.

## ఘనంగా సీఎం 55వ జన్మదిన వేడుకలు



మహబూబాబాద్ /కేసముద్రం /నవంబర్ 8/అక్షరం న్యూస్

:-కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు ఆధ్వర్యంలో మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి 55వ జన్మదిన వేడుకలను కలువల గ్రామంలో గ్రామ ప్రజల మధ్య ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సంజీవరెడ్డి మాట్లాడుతూ గ్రామ స్థాయిలో కార్యకర్తలు ఐక్యతతో ఉండాలని రాబోయే ఎలక్షన్లో ఘన విజయం సాధించి ప్రజలకు అనేక మేలు చేసే విధంగా మన పరిపాలన ఉండాలని తెలుపగా, ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ప్రభుత్వం చేపట్టినటువంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని ప్రతి కార్యకర్త ఒక సైనికులు పనిచేయాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు తెలిపారు.ఈ కార్యక్రమంలో,గండి శ్రీనివాసు దుసురు నాయక్, బండారు దయాకర్, బండారు వెంకన్న రావుల మురళి వేముల శ్రీనివాస్ రెడ్డి, బనిశెట్టి వెంకటేష్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ ప్రజలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఘనంగా సీఎం, ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



పెద్దపల్లి టౌన్ నవంబర్ 08 అక్షరం న్యూస్

పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు, సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం పెద్దపల్లి పట్టణం, గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు ఘనంగా జరుపుకున్నారు. వేంకటేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్దపల్లి జండా వద్ద మస్రత్ ఆధ్వర్యంలో అల్పాహారం, భూతగడ్డ సంపత్ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఈర్ల స్వరూప సురేందర్ ఆధ్వర్యంలో స్ఫూర్తి దివ్యాంగుల కేంద్రంలో పండ్లు పంపిణీ చేశారు. యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జడల రాజు ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేసి అన్నదానం చేశారు. కళబోయిన మహేందర్, మండల సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. భూషణవేన సురేష్ గౌడ్, సందనవేణ రాజేందర్ యాదవ్, కోట శ్రీనివాస్ గౌడ్, బొడ్డుపల్లి శ్రీనివాస్, బూతగడ్డ సంపత్, దొడ్డుపల్లి జగదీష్,పొగల శ్రీకాంత్, సుదంళ్ల అంబ్రెష్, గంగుల వెంకటేష్, మసూద్,దాడి స్వామి, ముత్యాలు అనిల్, కర్ర నరేష్, గన్నమనేని తిరుపతి రావు, కొమ్మి శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు. కొత్తపల్లిలో యువజన కాంగ్రెస్ నాయకులు ఎంచర్ల తిరుమలేష్, పేర్క ప్రశాంత్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. ఎలబోతారం శంకర్, సుకుర్, దబ్బేట అనిల్, చాట్ల నరేష్, చెరుకు విద్యాసాగర్ రెడ్డి, కెక్కర్ల సతీష్, కలవేన సంపత్, బైరి సతీష్, సంతోష్, సీపీఐ నాయకుడు లెనిన్ పాల్గొన్నారు. పెద్దకల్వలలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. పెగడ రమేష్, అడిచర్ల రమేష్, ఆర్కుటి సంతోష్ పాల్గొన్నారు

## బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేయక అవస్థలు పడుతున్న ప్రజలు

**బీజేపీ ఆధ్వర్యంలో రాస్తారోకో**



పెద్దపల్లి టౌన్ నవంబర్ 08 అక్షరం న్యూస్

పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని కూనారం రైల్వే గేటు వద్ద బీజేపీ ఆధ్వర్యంలో శనివారం రాస్తారోకో నిర్వహించారు. అక్కడ రైల్వే పై ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులు నత్తడకన సాగుతున్నాయని, దీంతో వాహనదారులు, ప్రయాణికులు అవస్థలు పడుతున్నారని బీజేపీ నాయకులు మండిపడ్డారు. సర్వీస్ రోడ్డు ఏర్పాటు చేయకుండా పనులు పూర్తి చేయకపోవడంతో గేటు వద్ద గంటల తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొందని పలువురు బీజేపీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు తక్షణమే బ్రిడ్జి నిర్మాణం పనులు పూర్తి చేయాలని, అప్పటి వరకు రాకపోకలకు ఇబ్బందులు లేకుండా సర్వీస్ రోడ్డు నిర్మించాలని డిమాండ్ చేశారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని రాస్తారోకో విరమింపజేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు శిలారపు పర్వతాలు, తంగెడ రాజేశ్వర్ రావు, మేకల శ్రీనివాస్, రమేష్, తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా సీఎం, ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



పెద్దపల్లి టౌన్ నవంబర్ 8 అక్షరం న్యూస్

పెద్దకల్వల గ్రామంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి, పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ చింతకుంట విజయరమణ రావు జన్మదిన వేడుకులను ఘనంగా నిర్వహించిడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..

## నూతనఎంపీడీవోనుమర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నాయకుడు



కామారెడ్డిజిల్లా/ ఎల్లారెడ్డి/ నవంబర్ 8/ అక్షరంన్యూస్:

ఎల్లారెడ్డిమండలప్రజా పరి షత్ కునూతనంగాపదవిబాధ్యతలు చేపట్టినఎంపీడీవోతాహిరబేగంనుమండల కాం గ్రెస్ పార్టీమైనారిటీనాయకుడుమర్యాద పూర్వకంగాకలిసి శాలువాతో సన్మానించి అభినందించారుఈసందర్భంగా మాట్లాడుతూవివిధగ్రామాలప్రజలకుఅందుబాటులో ఉండితనబాధ్యతనునిబద్ధతతోనిర్వర్తిస్తూ మండల అభివృద్ధికి కృషి చేయాలని అభ్య ర్థించారు ఈ కార్యక్రమంలో ఎంపీఓ ప్రకాష్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన టిఆర్ఎస్ నాయకులు



మహబూబాబాద్ /కేసముద్రం /అక్టోబర్ 8/అక్షరం న్యూస్ :-

హైదరాబాద్ అంతైపల్లి గ్రామం షామీర్పేట్ కీసర రోడ్డు ఎస్ ఎన్నో ఆర్ పుష్ప కన్వెన్షన్ హాల్ లో మహబూబాద్ మాజీ శాసన సభ్యులు బానోత్ శంకర్ నాయక్ సీత మహాలక్ష్మి కుమార్తె వివాహ మహోత్సవానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరై నూతన దంపతులను ఆశీర్వదించినారు.కేసముద్రం వ్యవసాయ మాజీ మార్కెట్ చైర్మన్ నీలం సుహాసిని దుర్గేష్ కే సముద్రం మున్సిపాలిటీ, మండల మాజీ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జాటోత్ హరీష్ నాయక్, మహబూబాద్ మాజీ శాసనసభ్యులు బానోత్ శంకర్ నాయక్, -సీతామహాలక్ష్మి కుమార్తె తేజస్విని వెడ్స్ తేజ నాయక్ వివాహమహొత్సవానికి యస్ యన్ ఆర్ పుష్ప కన్వెన్షన్ కు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించినారు.వీరితోపాటు కేసముద్రం మండల టిఆర్ఎస్ పార్టీ నాయకులు గుగులోతు రవి, కన్నెబోయిన శ్రీనివాస్, కేతిరి ఉప్పలయ్య,రాథోడ్ అనిల్ అరుణ్ బ్రదర్స్ తదితరులు నూతన వధూవరులను ఆశీర్వదించినారు.

# ఆకెనపల్లిలో భూలోక లక్ష్మి మహాలక్ష్మి
# బొడ్రాయి విగ్రహ ప్రతిష్ఠాపన





జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 8 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్: రామగుండం నియోజకవర్గం, అంతర్గాం మండలం, ఆకెనపల్లి గ్రామంఅంతర్గాం మండలం ఆకెనపల్లి గ్రామంలో భూలోక లక్ష్మి మహాలక్ష్మి బొడ్రాయి విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ ఆధ్యాత్మిక వేడుకలు మూడు రోజులపాటు నిర్వహిస్తారు.

ఉత్సవాల ప్రారంభ కార్యక్రమాన్ని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ శిష్యుడు, కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ గాదే (ౕ వ ం తి % - %సుధాకర్ దంపతులు, తమ తల్లిదండ్రులు గాదే గౌరమ్మ, కీ/శే మల్లయ్య ఆశీస్సులతో ప్రారంభించారు.

మూడు రోజులపాటు జరిగిన ఉత్సవాల్లో వేదపండితుల మంత్రోచ్ఛారణల మధ్య అవగ్రహాల పూజ, చండీయాగం, ప్రత్యేక పూజలు, విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాలు ఆధ్యాత్మికంగా నిర్వహిస్తారు.

సోమవారం ప్రధాన విగ్రహ ప్రతిష్ఠాపన ఘనంగా జరుగుతుంది. కాగా శనివారం గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో మహాలక్ష్మి బొడ్రాయికి పూజలు చేశారు.

కార్యక్రమం విజయవంతంగా పూర్తవడానికి కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలు, భక్తులు విశేషంగా సహకరించగా, ఆకెనపల్లి గ్రామం అంతా భక్తి వాతావరణంతో నిండిపోయింది.

## సింగరేణి సూపర్ బజార్‌ను సందర్శించిన ఆర్జీ.1 జియం లలిత్ కుమార్



జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 8 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

సింగరేణి సూపర్ బజార్ ను సందర్శించిన ఆర్జీ.1 జియం లలిత్ కుమార్ శనివారం ఆకస్మికముగా సందర్శించారు. ఈ సందర్భముగా వారు సూపర్ బజార్ లో స్టాక్ గొడౌన్, వస్తువుల విక్రయాలు, కౌంటర్ లో కొనుగోలు జరుగుచున్న విషయాల గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే ప్రతి రోజు ఎంత అమ్మదవుతున్నది, రోజు వారి లాభాలు ఏ విధముగా ఉంటున్నాయి అని అడిగి తెలుసుకున్నారు.

జియం వెంట ఎఐటియుసి డిప్యూటీ సెక్రటరీ మడ్డి ఎల్లయ్య, ఎఐటియుసి, బ్రాంచ్ సెక్రటరి అరెల్లి పోషం పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, సూపర్ బజార్ డియం తిరుపతి, డివై పియం వేణు, సీనియర్ పివో శ్రావణ్ కుమార్, సూపర్ బజార్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి చెక్కు అందజేత



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)నవంబరు 08:

మండలంలోని ఆశ్వరావుపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో గల వీరారెడ్డి తండాకు చెందిన గుగులోతు మమతకు సీఎం సహాయ నిధి నుండి మంజూరయిన రూ.60 వేల చెక్కును ఆమె కుటుంబ సభ్యులకుజిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారజోడు రాంబాబు శనివారం అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోళ్ల రవిగౌడ్, మేకల నరేందర్, గాదె మహేందర్ రెడ్డి, తూరుగొం డ స్వామి, గొరిగె రవి, మధు, మల్లేష్, పేర్ని రవి, శ్రావణ్ కుమార్, రచ్చ సోమనాద్ తదితరులు పాల్గొన్నారు.

## గృహప్రవేశానికి హాజరైన బిజెపి జిల్లా అధ్యక్షుడు సంజీవరెడ్డి

ఓదెల/ పెద్దపల్లి నవంబర్ 08

(అక్షరం న్యూస్) ఓదెల మండలంలోని కొలనూరు గ్రామానికి చెందిన తోటపల్లి కుమారస్వామి భారతీయ జనతా పార్టీ బూతు అధ్యక్షుడి నూతన గృహప్రవేశానికి హాజరైన భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డి నూతన గృహాన్ని నిర్మించుకుని గృహప్రవేశం చేసుకున్న కుమారస్వామికి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా కర్ర సంజీవరెడ్డి మాట్లాడుతూ మండలంలోని ప్రతి బిజెపి కార్యకర్తకు అందుబాటులో ఉంటానని అన్నారు ఈ కార్యక్రమంలో తాజ్ .పుల్ల సదయ్య గౌడ్. కొంగర అనిల్. కొల్లూరి మదనయ్య. కొల్లూరి కుమార్. కారంగుల నవీన్. తో పాటు తదితరులు పాల్గొన్నారు



## ఆర్ఐడబ్ల్యూయు-సిఐటియు నూతన కమిటీ

- ఎన్టిపిసి కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరించాలి ఏజిఎం (హెచ్ఆర్)ను కోరిన సిఐటియు



జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 8 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

2025 అక్టోబర్ 30న సిఐటియు అనుబంధ రామగుండం ఇండస్ట్రియల్ వర్కర్స్ యూనియన్ 12వ మహాసభలు ఎన్టిపిసి లోని సిఐటియు కార్యాలయంలో జరిగాయి. ఈ మహాసభలలో గత మూడు సంవత్సరాలుగా యూనియన్ చేసిన కార్యక్రమాలు పోరాటాలను సమీక్షించుకోవడం జరిగింది. భవిష్యత్ ప్రణాళికను రూపొందించుకున్నారు. అలాగే నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ నూతన కమిటీకి గౌరవ అధ్యక్షుడిగా సిఐటియు జిల్లా కార్యదర్శి కామ్రేడ్ ఎర్రవల్లి ముత్యం రావు, అధ్యక్షులుగా మహమ్మద్ యాకూబ్, ప్రధాన కార్యదర్శిగా గీట్ల లక్ష్మారెడ్డి, ఉపాధ్యక్షులుగా నాంసాని శంకర్, ఎం రామాచారి, దండ రాఘవరెడ్డి, కాదాసి మల్లేష్, కుందారపు రాజ్ కుమార్, కే పురుషోత్తం, కార్యదర్శులుగా ఎండి షమీం తోట రవీందర్, బి అర్జున్, బి అశోక్, కోశాధికారిగా ఆడెపు రమేష్ తోపాటు 18 మంది కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

శనివారం నూతన కమిటీ తరపున అధ్యక్షులు ఎండి యాకూబ్, ప్రధాన కార్యదర్శి గీట్ల లక్ష్మారెడ్డి, ఉపాధ్యక్షులు నాంసాని శంకర్, కోశాధికారి ఆడెపు రమేష్ గారలు ఏజిఎం(హెచ్ఆర్) శ్రీ బిజయ్ కుమార్ సిగ్దర్ ని కలిసి నూతన కమిటీతో కూడిన వినతి పత్రాన్ని ఇచ్చి, ఎన్టిపిసి కాంట్రాక్టు కార్మికుల సమస్యల పరిష్కారంలో నూతన కమిటీకి సహకారం అందించాలని కోరారు.

## బాలల ఉత్సవాలకు దరఖాస్తుల ఆహ్వానం

- ఉత్తమ బాల పురస్కారం-2025 ప్రధానోత్సవం
- ప్రతిభ, కళ సాంస్కృతిక పోటీలకు కూడ దరఖాస్తుల ఆహ్వానం



జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 8 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

బాలల దినోత్సవన్ని పురస్కరించుకొని ప్రేమ చారిటబుల్ ట్రస్ట్, పర్ఫెక్ట్ ఎడ్యుకేషనల్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల నవంబర్ 13,14 రెండు రోజులలో బాలోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ట్రస్ట్ నిర్వాహకులు దాసరి స్వప్న మహేష్ ఒక్క ప్రకటనలో తెలిపారు. ఈ ఉత్సవాలు విద్యార్థుల ప్రతిభ, కళ కు సంబందించిన జి. కె. వ్యాసరచన, ఉపన్యాసం, చిత్రలేఖనం, కళ, సాంస్కృతిక పోటీలు ఉంటాయని ఆయన తెలిపారు. విద్యార్థులలోని ప్రతిభ, కళ, నైపుణ్యం వెలికి తీసి బయటి ప్రపంచానికి తెలియజేసే ముఖ్య ఉద్దేశ్యమే ఈ బాలోత్సవాలని ఆయన తెలిపారు. ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు విభాగలా వారిగా ప్రధమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు ప్రశంస పత్రాలు ప్రముఖుల చేతుల మీదుగా ప్రధానోత్సవం జరుగునని, అలాగే విద్యార్థి దశ నుండే సేవ, సాహసం చేసిన విద్యార్థులకు ఉత్తమ బాల పురస్కారం-2025 ప్రధానోత్సవం ఉంటుందని నిర్వాహకులు దాసరి స్వప్న మహేష్ రెండవ ప్రకటనలో తెలిపారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు ఈ నెల నవంబర్ -12 బుధవారం సాయంత్రం :7:00 గం వరకు వారి వారి పేర్లను నమోదు చేసుకోవాలని ఆయన కోరారు. మరిన్ని వివరాలకు ట్రస్ట్ చరవాణి నెంబర్ :9704652590 కి సంప్రదించగలరని దాసరి స్వప్న మహేష్ తెలిపారు.

## ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)నవంబరు 08:

మండలంలో సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ నాయకులు శ నివారం ఘనంగా నిర్వహించారు. సీఎం రేవంత్ రెడ్డి 57వ జన్మదినం సందర్భంగా మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేయడంతో పాటు కోమల్లలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారజోడు రాంబాబు కేకు కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అద్యక్షుడు కోళ్ల రవిగౌడ్, మేకల నరేందర్. తాటికొండ వెంకటేష్ యాదవ్, బొల్లపల్లి కుమారస్వామి. గాదె మహేందర్ రెడ్డి, లోనే శ్రావణ్ కుమార్, కావటి భాస్కర్, గొరిగె రవి. సుల్తాన్ నర్సింహా రెడ్డి, శ్రీనివాస్, కడారి రవి. మేకల వరలక్ష్మి, కోమ లత, వసంత తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా ముఖ్యమంత్రి జన్మదినవేడుకలు



కామారెడ్డిజిల్లా/ ఎల్లారెడ్డి/ నవంబర్ 8/ అక్షరంన్యూస్:

తెలంగాణరాష్ట్ర ముఖ్యమం త్రిఎనుములరేవంత్ రెడ్డిజన్మదినవేడుకలు శనివారంఎల్లారెడ్డిపట్టనకేంద్రంలోనిఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కురుమ సాయిబాబా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కేక్ కట్ చేసిసంబరాలు జరు పుకున్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ భగవంతుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని దీర్ఘాయుష్షుతోపాటుఆరోగ్యాన్ని ఆనందా న్ని ప్రసాదించిప్రజాసేవలోమరింత ముందు కు సాగుతూ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకు లు మంచిర్యాల విద్యాసాగర్ నాగం శ్రీనివా స్ సంతోష్ కుమార్ వెల్లుట్లమల్లేష్ వెంకటా పూర్ సుధాకర్ గంగారెడ్డి సంజీవులుసా యిలు నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ సర్పంచ్ ఆకుల




ఓదెల/ పెద్దపల్లి నవంబర్ 08

(అక్షరం న్యూస్) ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు కు జన్మదిన శు భాకాంక్షలు తెలియజేసిన ఓదెల మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్

శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు జన్మదిన సందర్భంగా ఎమ్మెల్యే జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో భాగంగా హైదరాబాదులో ఉండడంతో నేరుగా హైదరాబాద్ కు వెళ్లి ఎమ్మెల్యే విజయరమణారావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి ఓదెల శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి చిత్రపటాన్ని బహుమతిగా అందజేశారు. ఎమ్మెల్యే విజ్జన్న నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ స్వామి వారిని వేడుకుంటున్నానని అన్నారు. మీ హయాంలో ఓదెల మండలాన్ని మరింత అభివృద్ధి పరచాలన్నారు.

## గడ్డి మందు తాగి వ్యక్తి మృతి



ఓదెల/పెద్దపల్లి నవంబర్ 08(అక్షరం న్యూస్) పోత్కపల్లి పోలీస్ స్టేషన పరిధిలో గల జీలకుంట గ్రామానికి చెందిన వ్యక్తి మద్యం మత్తులో గడ్డి మందు తాగి వ్యక్తి మృతి చెందిన సంఘటన చేసుకుంది స్థానిక పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ కిషన్ తెలిపిన వివరాల ప్రకారం ఓదెల మండలంలోని .. జిలకుంట గ్రామానికి చెందిన దండు రాజు 47 అనే వ్యక్తి మద్యం మత్తులో గడ్డి మందు తాగి ప్రాణాలు కోల్పోయాడు. మృతుడు దండు రాజు, రజక కులానికి చెందిన వ్యక్తి వృత్తి హమాలీగా జీవనం సాగించేవాడు.సమాచారం మేరకు నవంబర్ 7వ తేదీ మధ్యాహ్నం 1 గంట ప్రాంతంలో మద్యం మత్తులో ఉన్న దండు రాజు గడ్డి మందు తాగాడు. విషయం గమనించిన కుటుంబ సభ్యులు తక్షణమే అతన్ని వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. అయితే చికిత్స పొందుతూ శనివారం ఉదయం 11:45 గంటలకు రాజు మృతిచెందాడు.మృతుడి భార్య దండు రాజేశ్వరి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఓదెల పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ కిషన్ తెలిపారు.

## బ్రహ్మోత్సవాల్లో టెండర్‌కు తీర్మానం



శంకరపట్నం/కరీంనగర్/నవంబర్ 8/అక్షరం న్యూస్:-
శంకరపట్నం మండలం కొత్తగట్టు సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ మత్స్యగిరింద్ర స్వామి 2026 బ్రహ్మోత్సవాలకు సంవత్సరం పాటు టెండర్ కు ఆలయ చైర్మన్ కోరం రాజిరెడ్డి, ధర్మకర్తల ఆధ్వర్యంలో తీర్మారం చేయడం జరిగింది. ఆలయ చైర్మన్ రాజిరెడ్డి మాట్లాడుతూ స్వామివారి ఆలయానికి భక్తుల సంఖ్య పెరుగుతుండడంతో భక్తుల సౌకర్యార్థం కొబ్బరికాయలు, పూజ సామాగ్రి కి టెండర్ వేయాలని తీర్మానం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఈవో సుధాకర్, ధర్మకర్తలు మొకిరాల లక్ష్మణరావు, మీసా రవీందర్, తాడిచెర్ల తిరుపతి, రామగిరి తిరుమల, ఎడ్ల తిరుపతి, ఆలయ పురోహితులు శేషం మురళీధర్చార్యులు పాల్గొన్నారు.

## భోజన వసతి సదుపాయాలను తనిఖీ చేసిన ఏఎస్ఐ రత్నాకర్



ఓదెల/ పెద్దపల్లి నవంబర్ 08(అక్షరం న్యూస్ )
ఓదెల మండలంలోని కస్తూర్బా పాఠశాలను సందర్శించిన స్థానిక ఏఎస్ఐ రత్నాకర్ పాఠశాలలో భోజన వసతి సదుపాయాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు అదేవిధంగా పాఠశాలలో ఉన్నటువంటి సదుపాయాలు ఎలా ఉన్నాయి అని అడిగి తెలుసుకుని సమస్యలు ఉంటే మా దృష్టికి తీసుకురావాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ కానిస్టేబుల్ శంకర్ శివశంకర్ హరీష్ తోపాటు పాఠశాల అధ్యాపకులు ఉన్నారు

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు



భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ నవంబర్ 8 /అక్షరం న్యూస్
: పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు మండలంలోని ప్రజలు అనారోగ్యంతో ప్రైవేటు హాస్పిటల్ నందు చికిత్స పొంది సీఎం రిలీఫ్ ఫండ్కు అప్లై చేసిన వారికి చెక్కులు రావడం జరిగింది. అట్టి చెక్కులను స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెలం వెంకట్రావు చేతుల మీదగా సంబంధితులకు అందజేయడం జరిగింది.
చెక్కులు పొందిన వారి కుటుంబసభ్యులు రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండి, నిత్యం ప్రజలకు సేవ చేస్తూ, భద్రాచలం నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావుకి చెక్కులు అందజేసిన సందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు, యూత్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## పాణాలు కాపాడాల్సిన నర్స్

### నర్స్ పాపానికి పదిమంది పేషెంట్లు ఔట్

బెర్లిన్,నవంబర్8( రోగులకు సేవ చేసి వారి ప్రాణాలు కాపాడాల్సిన ఓ నర్స్ దారుణానికి ఒడిగట్టింది. ఏకంగా 10 మంది పేషెంట్లను చంపేసింది. మరో 27 మందిని చంపడానికి ప్రయత్నించింది. చివరకు పాపం పండి జైలు పాలైంది. తాజాగా, నర్సు కేసుపై విచారణ జరిపిన కోర్టు ఆమెను దోషిగా తేల్చింది. జీవిత ఖైదు విధించింది. ఈ సంఘటన జర్మనీలో చోటుచేసుకుంది. ఆ పూర్తి వివరాల్లోకి వెళితే.. జర్మనీలోని ఆచెన్ ప్రాంతానికి చెందిన ఓ మహిళ స్థానికంగా ఉండే ఆస్పత్రిలో నర్సుగా పని చేసేది.ఆమెకు తరచుగా నైట్ డ్యూటీలు పడుతూ ఉండేవి. ఆస్పత్రిలో పేషెంట్లు ఎక్కువగా ఉండటంతో పని చేయటం ఆమెకు ఇబ్బందిగా అనిపించింది. దీంతో ఓ దారుణమైన నిర్ణయం తీసుకుంది. వృద్ధ పేషెంట్లకు ఇంజెక్షన్లు ఇచ్చి చంపేసింది. 2023 డిసెంబర్ నుంచి మే 2024 మధ్య కాలంలో 10 మంది పేషెంట్లను చంపేసింది. మరో 27 మందిని చంపటానికి ప్రయత్నించి విఫలమైంది. ఆమె నైట్ డ్యూటీలో ఉన్నప్పుడే ఎక్కువ మంది చనిపోతుండటంతో ఆస్పత్రి ఉన్నతాధికారులకు అనుమానం వచ్చి, పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసుల దర్యాప్తులో అసలు విషయం బయటపడింది. ఆమెను అరెస్ట్ చేశారు. అప్పటినుంచి కోర్టు ప్రొసీడింగ్స్ జరుగుతున్నాయి.

# జమ్మికుంట బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా ఆద్వాని జన్మదిన వేడుకలు




కరీంనగర్/జమ్మికుంట/నవంబర్ 08/అక్షరం న్యూస్:
బిజెపి సీనియర్ నాయకులు మాజీ ఉప ప్రధాని శ్రీ లాల్ కృష్ణ అద్వాని జన్మదిన వేడుకలను జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తా వద్ద బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో కేక్ కోసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు,పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు, మాజీ అధ్యక్షులు జీడి మల్లేష్ మాట్లాడుతూ లాల్ కృష్ణ అద్వాని భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ రూపకర్తల్లో ఒకరిని,బిజెపి ఆవిర్భవించిన తర్వాత జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో దేశవ్యాప్తంగా బిజెపి 2 పార్లమెంటు స్థానాలు గెలవడం జరిగిందని, ఆనాడు దేశంలోని అనేక రాజకీయ పార్టీలు బిజెపికి ఈ దేశంలో స్థానం లేదని వ్యంగ్యంగా మాట్లాడినప్పటికీ మొక్కవోని ఆత్మవిశ్వాసంతో బిజెపి పార్టీ బలోపేతం కోసం అటల్ బిహారీ వాజ్ పాయ్ తో కలిసి అద్వాని అనేక కార్యక్రమాలు చేశారని బీజేపీ నాయకులు గుర్తు చేశారు. ముఖ్యంగా రామ మందిరం నిర్మాణం కోసం దేశవ్యాప్తంగా లాల్ కృష్ణ అద్వాని చేపట్టిన రథయాత్ర భారతీయ జనతా పార్టీ దేశంలో ఎదుగుదలకు ఎంతో దోహదపడిందని, దేశ రాజకీయాల్లో ఒక చెరగని ముద్ర వేసుకుందని వారు కొనియాడారు. అటల్ బిహారీ వాజ్ పాయ్ నాయకత్వంలో ఏర్పడిన ప్రభుత్వంలో ఉప ప్రధానిగా, హెూంశాఖ మంత్రిగా అద్వాని కీలక బాధ్యతల్లో పనిచేసి దేశానికి ఎనలేని కీర్తి తెచ్చే విధంగా పనిచేశారని, వాజ్ పాయ్, అద్వాని ముందు చూపుతో ప్రోక్రాన్ లో విజయవంతంగా అను పరీక్షలు నిర్వహించి భారతదేశ శక్తి, సామర్థ్యాలను ప్రపంచానికి తెలియజేశారని కొనియాడారు. 1983 బీజేపీ పార్టీ అనే మొక్కను వాజ్ పాయ్, అద్వాని నాయకత్వంలో మొక్క నాటితే అది ఈనాడు వృక్షమై దేశానికి మంచి ఫలాలు అందిస్తుందని సంపత్ రావు కితాబిచ్చారు. వాజ్ పాయ్, అద్వాని ఆశయాలకు అనుగుణంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రభుత్వం వికసిత భారత లక్ష్యంగా పనిచేస్తుందని, రాబోయే రోజుల్లో భారతదేశం ప్రపంచానికి విశ్వగురు కాబోతుందని బీజేపీ నాయకులు జోష్యం చెప్పారు. రాబోయే రోజుల్లో ఆధ్వాని ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతుని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు,బిజెపి పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు, ఓ బి సి మోర్చా
జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్,బిజెపి పట్టణ మాజీ అధ్యక్షుడు జీడి మల్లేష్,బీజేపీ నాయకులు పల్లపు రవి, కొమ్ము అశోక్, కైలాసకోటి గణేష్, బచ్చు శివకుమార్, ఇటుకాల స్వరూప తూడి రవిచందర్ రెడ్డి, రావుల శ్రీనివాస్, గండికోట సమ్మయ్య, మోడం రాజు, ఠాగూర్ రాకేష్ గర్రెపల్లి నిరుపా రాణి, బూరుగుపల్లి రామ్, శనిరపు రవి, కొండ్లె నాగేష్, పొనగంటి రవికుమార్, యాంసాని సమ్మయ్య, వీణవంక శివ దేవులపల్లి నవీన్, అప్పల రవీందర్, ముకుంద సుధాకర్, గట్టు రాకేష్ మైస భాగ్య, ఆకుల పోచయ్య,ఎర్ర వెంకటేష్, మిల్కూరి రాజు, ఆకుల తిరుపతి, బొంతల అమరేందర్ సిరియాల విజయ్, సుర రమేష్,మహ్మద్ లల్లు, చిలువేరు రాజు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతంలో కార్పొరేట్ స్థాయి వైద్యం పేరుతో పేద ప్రజల సొమ్మును దోచుకుంటున్న ప్రైవేట్ ఆసుపత్రి

- ఆస్పత్రి పేరేమో మనుషులను బ్రతికించేది, ఆసుపత్రి బిల్లు చూస్తే ప్రజలకు ప్రాణాలు పోతున్నాయి.
- హాస్పిటల్ యజమాన్యం ప్రభుత్వ వైద్యులు,
- ప్రవేట్ ఆసుపత్రిని జిల్లా వైద్య అధికారులే ప్రోత్సహిస్తున్నారా?




కరీంనగర్/జమ్మికుంట/నవంబర్ 8/అక్షరం న్యూస్: జమ్మికుంట పట్టణంలోని ఆసుపత్రి గ్రామీణ ప్రాంతంలో కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని అందిస్తున్నామని ప్రజలను బురిడీ కొట్టిస్తూ లక్షలకు లక్షలు దోచుకుంటున్నట్లు ప్రజలు తెలిపారు. వివరాల్లోకి వెళ్తే జమ్మికుంట పట్టణంలోని ప్రముఖ ప్రైవేట్ ఆస్పత్రి కార్పొరేట్ స్థాయి వైద్యం పేరుతో పేద ప్రజలను పీడించి లక్షల్లో దోచుకుంటున్నారని పలువురు చర్చించుకుంటున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తూ సొంతగా ప్రైవేట్ హాస్పిటల్లు ఏర్పాటు చేసుకొని గ్రామీణ ప్రాంతం నుండి వచ్చే పేద రోగుల నుండి లక్షల్లో దండుకుంటున్నా గాని జిల్లా వైద్యాధికారులు పట్టించుకోకపోవడంలో ఆంతర్యం ఏంటని ప్రజలు ఆశ్చర్యానికి గురవుతున్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ అని చెప్పి ఒక్కరోజు అడ్మిన్ అయితే 20000 నుండి 30 వేల రూపాయల ఫీజు, పేషంట్ దగ్గరికి డాక్టర్ వచ్చి పరీక్షిస్తే ఒక రోజుకి 1500 రూపాయలు తీసుకుంటూ పేద ప్రజలను నిలువునా దోపిడికి గురి చేస్తున్నా కానీ జిల్లా వైద్య అధికారులు ఎందుకు పట్టించుకోవడంలేదని ప్రజలు చర్చించుకుంటున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో విధులు నిర్వహించుకుంటూ పట్టణంలో ప్రైవేట్ ఆస్పత్రి నిర్వహిస్తూ ఇటు ప్రజలను ప్రభుత్వాన్ని మోసం చేస్తున్న కానీ జిల్లా వైద్య అధికారులకు ఎందుకు కనబడడం లేదు. ఇలాంటి ప్రైవేట్ ఆస్పత్రి పైన చర్యలు తీసుకుంటే తప్ప పట్టణంలో పేద ప్రజలకు, అక్రమ దోపిడి నుండి విముక్తితి కలిగి న్యాయమైన వైద్యం అందే పరిస్థితి కనబడటం లేదని పలువురు మేధావులు చర్చించుకుంటున్నారు. ప్రభుత్వ వైద్యులు యజమాన్యంగా నిర్వహిస్తున్న ప్రైవేటు ఆసుపత్రిలో కనీస సౌకర్యాలు కూడా లేకుండా ఆస్పత్రిని ఎవరి అండ దండ తో నడుపుతున్నారో ప్రజలకు అర్థం కాని ప్రశ్న? ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ జిల్లా వైద్యాధికారి ఇలాంటి ఆసుపత్రి పైన ప్రత్యేకమైన డ్రైవ్ నిర్వహించి చర్యలు తీసుకుంటే తప్ప పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించి లక్షల్లో దోపిడి నుండి ఉపశమనం కలిగించిన వారు అవుతారని ప్రజలు కోరుతున్నారు.

## యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు





భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ నవంబర్ 8 /అక్షరం న్యూస్ :
భద్రాచలం నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడారి ప్రదీప్ ఆధ్వర్యంలో భద్రాచలం యూత్ కాంగ్రెస్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి వేడుకలు ఘనంగా నిర్వహించిన యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దివ్య ఆశీస్సులు నిండు నూరేళ్లు ఉండాలని కోరుకుంటూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని రాష్ట్రంలో ఉన్న అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించాలని రాష్ట్రాన్ని దేశంలోని నెంబర్ వన్ గా తీర్చిదిద్దాలని కోరారు.
ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రెటరీ చింతిరాల సుధీర్ కుమార్, యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా జిల్లా కోఆర్డినేటర్ చింతిరాల అరుణ్ రాజ్, ఓబిసి మండల అధ్యక్షుడు రాంప్రసాద్,నాగేంద్ర, శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టుకున్నారు... వదిలేశారు..?

- అక్రమ ఇసుక రవాణాకు అధికారుల వెన్నుదన్ను..?
- పట్టుబడిన ఇసుక ట్రాక్టర్ ఏమైనట్టు..?
- చిగురుమామిడి మండలంలో పోలీసుల తీరు పై ఆరోపణలు
- అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలి,మండల ప్రజలు

కరీంనగర్ /చిగురుమామిడి/నవంబర్ 08 (అక్షరం న్యూస్)
అక్రమ ఇసుక రవాణాకు అధికారులు వెన్నుదన్నుగా నిలుస్తున్నారనే ఆరోపణలు తీవ్రంగా వినిపిస్తున్నాయి. చట్టాన్ని అమలు చేయాల్సినవారే దానిని ఉల్లంఘిస్తున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తాజాగా చిగురుమామిడి మండలంలో జరిగిన ఘటన ఈ ఆరోపణలకు బలం చేకూర్చింది. విశ్వసనీయ వర్గాల సమాచారం మేరకు, ఇటీవల అక్రమ ఇసుక ట్రాక్టర్‌ను పోలీసులు పట్టుకొని స్టేషన్‌కు తరలించారు. రెండు రోజులు పోలీస్ స్టేషన్ లో పెట్టి,తర్వాత ఆ ట్రాక్టర్‌ను ఒక పోలీసు అధికారి రాత్రి 11 గంటల సమయంలో గుట్టు చప్పుడు కాకుండా వదిలేశాడని సమాచారం. ట్రాక్టర్ విడుదల వ్యవహారంలో సుమారు రూ.60 వేల మేరకు లావాదేవీలు జరిగినట్టు గుస్సాగుస్సా లు వినబడు తున్నాయి. ఈ సంఘటనపై మండల ప్రజల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. అక్రమ రవాణాలను అడ్డుకోవాల్సిన పోలీసులే వాటిని ప్రోత్సహిస్తే ప్రజలు ఎవరిని నమ్మాలి..? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. దీనిపై పోలీసు ఉన్నతాధి కారులు పూర్తిస్థాయి విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## ఆదివారం జరగబోయే ఐఎన్టీయూసీ కోర్ కమిటీ సమావేశంలో చర్చించాల్సిన సమస్యలపై రుద్రంపూర్‌లో సమావేశమైన ఐఎన్టియుసి కొత్తగూడెం ఏరియా నాయకులు..



భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / నవంబర్ 8 / అక్షరం న్యూస్ -: ది.08/11/2025 శనివారం రోజున రుద్రంపూర్ నందు ఐఎన్టీయూసీ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆదివారం జరగబోయే ఐఎన్టియుసి కోర్ కమిటీ సమావేశంలో చర్చించాల్సిన సమస్యలపై కొత్తగూడెం ఐఎన్టియుసి ఏరియా నాయకులతో అలాగే కొత్తగూడెం ఏరియాలో ఉన్న సమస్యలపై చర్చించడం జరిగింది, ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఏనముల రేవంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి నాయకులకు, కార్యకర్తలకు, కేక్ పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ జనరల్ సెక్రెటరీ బుట్టిక రాజేశ్వరరావు, ట్రెజరర్ భీముడు,బ్రాంచ్ సెక్రటరీలు మెంగాని అశోక్, పోశం శ్రీనివాస్, విప్లవ రెడ్డి, గుడివాడ సీతారామరాజు, ఫిట్ కార్యదర్శులు చిలక రాజయ్య, గోపు కుమారస్వామి, ఎండి సత్తార్ పాష, ఈ మోహన్ రెడ్డి, కే నట్రాజ్, మల్లికార్జున్ రావు, ఆర్గానిక్ సెక్రెటరీ బొజ్జ వెంకటస్వామి, భాను కమల్, నాయకులు ఎస్డి యాకుబుద్దీన్, నాగుల శంకర్, కొలుగురి వెంకటస్వామి, కట్ట నరసింహారావు, వినయ్, లెనిన్ బాబు, కీర్తి కుమార్, శ్రీనివాస్, శ్యామ్, నాగేశ్వరరావు, నాయకులు, కార్యకర్తలు, మిత్రులు, శ్రేయోభిలాషులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన గుండెటి



ఓదెల/ పెద్దపల్లి నవంబర్ 08(అక్షరం న్యూస్)

హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు జన్మదిన వేడుకల సందర్భంగా హైదరాబాదులో పుట్టినరోజు శుభాకాంక్షలు స్వీట్ తినిపించిన పెద్దపల్లి జిల్లా మార్కెట్ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండి ప్రజలకు అనేక సేవలు చేయాలని ఆ భగవంతుని కోరడం జరిగిందని మరిన్ని పదవులు అలంకరించి ప్రజల మన్నలను పొందాలని కోరడం జరిగిందని తెలిపారు.

## రజనీకి అరుదైన గౌరవం

### అంతర్జాతీయ చలనచిత్రోత్సవంలో సన్మానం



భారతీయ చలనచిత్ర పరిశ్రమకు సుదీర్ఘకాలం పాటు విశిష్ట సేవలు అందించిన సూపర్‌స్టార్ రజనీకాంత్‌కు అరుదైన గౌరవం దక్కనుంది. ఇటీవల నట జీవితంలో 50 ఏళ్ల ఘన ప్రస్థానం పూర్తి చేసుకున్న సందర్భంగా 56వ అంతర్జాతీయ చలనచిత్ర ఉత్సవం ముగింపు వేడుకలో రజనీకాంత్‌ను సన్మానించనున్నారు. ఈ సన్మానం ఐఎఫ్ఎఫ్ఐకి ప్రత్యేక ఆకర్షణగా నిలవనుండగా.. గోవా వేదికగా నవంబర్ 20 నుంచి 28 వరకు ఈ వేడుక జరుగనుంది. బస్ కండక్టర్‌గా జీవితం ప్రారంభించిన శివాజీ రావు గైక్వాడ్ అలియాస్ రజనీకాంత్? 1975లో లెజెండరీ దర్శకుడు కె. బాలచందర్ రూపొందించిన 'అపూర్వ రాగంగళ్' చిత్రంతో నట జీవితాన్ని ప్రారంభించారు. అప్పటి నుంచి వెనుదిరిగి చూడకుండా, తనదైన స్టైల్‌తో, విలక్షణమైన పాత్రలతో కోట్లాది మంది అభిమానుల హృదయాలలో చెరగని ముద్ర వేశారు. తన యాక్షన్, స్టైలింగ్‌తో ఇండియా అంతటా సూపర్‌స్టార్‌గా గుర్తింపు సాధించాడు. ఇక ఈ ఎఈఈఎ వేడుకల్లో గురు దత్, రాజ్ ఖోస్లా, రిత్విక్ ఘటక్, పి. భానుమతి, భూపేన్ హజారికా వంటి పలు దిగ్గజ కళాకారుల శత జయంతి వేడుకలు కూడా జరగనున్నాయి. ఈ తొమ్మిది రోజుల ఉత్సవంలో 81 దేశాల నుండి 240కి పైగా చలనచిత్రాలను ప్రదర్శించనున్నారు.

## టీ20 క్రికెట్‌లో అభిషేక్ శర్మ ప్రపంచ రికార్డు..

టీమిండియా యువ ఓపెనర్ అభిషేక్ శర్మ అరుదైన ఘనత సాధించాడు. అంతర్జాతీయ టీ20 క్రికెట్‌లో అత్యంత వేగంగా (బంతుల పరంగా) 1000 పరుగులు చేసిన ఆటగాడిగా చరిత్ర సృష్టించాడు. ఆసీస్‌తో ఐదో టీ20 మ్యాచ్‌లో వ్యక్తిగత స్కోరు 11 పరుగుల వద్ద అభిషేక్ శర్మ ఈ ఘనత అందుకున్నాడు.భారత యువ ఓపెనర్ అభిషేక్ శర్మ ప్రపంచ క్రికెట్‌లో చరిత్ర సృష్టించాడు. ఆస్ట్రేలియాతో బ్రిస్బేన్‌లోని గబ్బా మైదానంలో జరిగిన ఐదవ టీ20 మ్యాచ్‌లో అతను టీ20 అంతర్జాతీయ క్రికెట్‌లో 1000 పరుగుల మైలురాయిని తక్కువ బంతుల్లో పూర్తి చేసి కొత్త ప్రపంచ రికార్డు నెలకొల్పాడు. 24 ఏళ్ల ఈ ఎడమచేతి వాటం బ్యాటర్.. 528 బంతుల్లోనే 1000 పరుగులు పూర్తి చేశాడు. ఈ రికార్డు ఇంతకుముందు ఆస్ట్రేలియా బ్యాటర్ టిమ్ డేవిడ్ పేరిట ఉండేది. టిమ్ డేవిడ్ 569 బంతుల్లో 1000 పరుగులు సాధించాడు.అభిషేక్ శర్మ ఈ ఘనతను సాధించడం ద్వారా భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ రికార్డును కూడా అధిగమించాడు. సూర్యకుమార్ 573 బంతుల్లో ఈ మైలురాయిని చేరుకున్నాడు. అభిషేక్ శర్మ 29 మ్యాచ్‌లలో 28 ఇన్నింగ్స్‌ల్లో 1000 పరుగులు పూర్తి చేశాడు. విరాట్ కోహ్లీ 29 మ్యాచ్‌ల్లో 27 ఇన్నింగ్స్‌ల్లో 1000 పరుగులు పూర్తి చేసి వేగవంతమైన భారత ఆటగాడిగా రికార్డు సృష్టించాడు. ఇప్పుడు అభిషేక్ రెండవ స్థానంలో నిలిచాడు.

# కొత్తగూడెం ఏరియా గుర్తింపు సంఘం ఎఐటియుసి ఆధ్వర్యంలో జిఎం కార్యాలయం ఎదుట భారీఎత్తున ధర్నా, ముట్టడి

•కార్మిక సమస్యలు పరిష్కరించకపోతే సమ్మెకు సైతం వెనుకాడబోమని స్పష్టం- మిరియాల రంగయ్యా.



భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / నవంబర్ 8/ అక్షరం న్యూస్ -: శనివారం సాయంత్రం కొత్తగూడెం ఏరియా లోని జిఎం కార్యాలయం ఎదుట భారీఎత్తున ధర్నా, ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహించి అనంతరం బ్రాంచ్ కార్యదర్శి వి.మల్లికార్జున్ రావు ఆధ్వర్యంలో జిఎంకి మెమొరాండం అందచేశారు. అనంతరం ఈ ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి అదనపు ప్రధాన కార్యదర్శి మిరియాల రంగయ్యా మాట్లాడుతూ కమిటీల పేరుతో యాజమాన్యం కాలయాపన చేయవద్దని విజ్ఞప్తి చేశారు, ముఖ్యంగా మెడికల్ బోర్డు ఆరు నెలల నుంచి నిర్వహించకపోవడం వలన కార్మికులు అనారోగ్య కారణాల వలన ఉద్యోగం చేయలేక పోవడంతో ఆర్థికం గా కుటుంబాలు ఇబ్బంది పడుతున్నారు. సొంత ఇంటి పథకం, మారుపేర్ల సమస్య, పేర్క్స్ పై ఇన్కమ్ టాక్స్ కోలిండియా మాదిరిగా యాజమాన్యమే భరించాలని, అలాగే డిస్మిస్ అయిన ఉద్యోగులకు మరోసారి అవకాశం కల్పించాలని, సింగరేణి యాజమాన్యం గుర్తింపు సంఘంతో చర్చించకుండా విడుదలచేసిన 150 మస్టర్ల సర్క్యులర్ నీ వెంటనే రద్దు చేయాలని, దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న జూనియర్ అసిస్టెంట్ పరీక్షను వెంటనే నిర్వహించాలని, మెడికల్ అన్ఫిట్ అయ్యి ఉద్యోగం కోసం ఎదురుచూస్తున్న కార్మికుల వారసులకు వెంటనే ఉద్యోగ నియామకప్రత్రాలు ఇవ్వాలని, వీకే కోల్ మైన్ లో పర్మినెంట్ ఉద్యోగాలతోనే బొగ్గు వెలికితీత తియ్యాలనీ డిమాండ్ చేశారు. ఎఐటియుసి నిత్యం కార్మికుల సమస్యలపై అనేక పోరాటాలు చేస్తూ కార్మికుల హక్కులు సాధించడంలో ముందు ఉంటుందని అన్నారు. అదేవి ధంగా సమస్యలు వెంటనే పరిష్కరించకపోతే సమ్మెకు సైతం వెనుకాడబోమని యాజమాన్యాన్ని హెచ్చరించారు. కార్యక్రమాల్లో, సెంట్రల్ కార్యదర్శి వంగ వెంకట్, కార్పొరేట్ బ్రాంచ్ కార్యదర్శి రమణమూర్తి,సహాయ కార్యదర్శి గట్టయ్య, ఆఫీస్ బ్యారర్స్, సందబోయిన శ్రీనివాస్, ఎస్ నాగేశ్వరరావు, క్రిస్టోఫర్, సామల రాము, పిట్ కార్యదర్శులు,మధుకృష్ణ, కమల్, సుధీర్,సురేందర్, సౌజన్య, సీనియర్ నాయకులు కత్తర్ల రాములు, రాజాలపూడి సాంబమూర్తి, సురేందర్, సురేష్, మింగిన్ రవి,బండి వెంకటరమణ, కర్రు రమేష్, మెంగన్ రవి, కోటి, మురళి, గుమ్మడి, ఓం ప్రకాశ్, సాయిపవన్, భుక్య రమేష్, బండి వెంకటరమణ, బండారి మల్లయ్య, రాజేశ్వరరావు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.




## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో ఎగిరేది కాంగ్రెస్ పార్టీ జెండానే ..

•జమ్మికుంట సీనియర్ నాయకులు దేశిని కోటి





కరీంనగర్/జమ్మికుంట/నవంబర్ 8/అక్షరం న్యూస్:

హైదరాబాద్ మహానగరంలోని జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా జమ్మికుంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేశం కోటి ఆధ్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రచారం చేశారు. ఈ సందర్భంగా దేశం కోటి మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భారీ మెజారిటీతో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురుతుందని అన్నారు, రాష్ట్ర బీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ వోడితల ప్రణవ్ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేద బడుగు బలహీన వర్గాల కోసం తీసుకొచ్చిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రచారం చేశామని భారీ మెజారిటీతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయం సాధించబోతున్నాడని అన్నారు. ఈ కార్యక్రమంలో దొంత రమేష్, జిల్లెల్ల తిరుపతిరెడ్డి, బొంగోని వీరన్న, మర్రి రామ్ రెడ్డి, పంజాల అజయ్, కమలాపూర్ మార్కెట్ చైర్మన్ ఝాన్సీ రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

## బిజిగిరి షరీఫ్ దర్గాలో ఘనంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



కరీంనగర్/జమ్మికుంట/నవంబర్ 08/అక్షరం న్యూస్:

తెలంగాణ ప్రజల సంక్షేమం కోసం, సకల జనులకు న్యాయం చేకూర్చడమే లక్ష్యంగా కృషి చేస్తున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా ముస్లింల ప్రముఖ పుణ్యక్షేత్రం బిజిగిర్ షరిఫ్ దర్గా లొ శనివారం రోజున హుజురాబాద్ నియొజకవర్గం కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకుడు మొహమ్మద్ తౌఫిక్ హుస్సేన్ ఆధ్వర్యంలో ముస్లిం మైనార్టీ తరపున దర్గాలోని హజ్రత్ సయ్యద్ ఇంకుషావలి రహమతుల్లా అలై,హజ్రత్ సయ్యద్ అజ్మత్ షావలి, హజ్రత్ సయ్యద్ అక్బర్ షావలి, హజ్రత్ సయ్యద్ ముర్తుజాషావలి రహమతుల్లాహ్ అలై సమాధులకు చాదర్లు సమర్పించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించి దేశంలోనే రాష్ట్రాన్ని ప్రగతి పథంలో ముందుంచాలని, బడుగు బలహీన వర్గాలకు మరిన్ని సేవలు చేయాలని ప్రత్యేక ప్రార్థనలు చేసినారు... ఈ సందర్భంగా తౌఫీక్ హుస్సేన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి పదవీ బాధ్యతలు చేపట్టినక అనేక చారిత్రాత్మక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినారని అందులో ముఖ్యంగా రైతు రుణమాఫీ,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500కు గ్యాస్, గురుకుల పాఠశాలకు నలుభై శాతం మెస్ చార్జీలు పెంచడం, విద్యావ్యవస్థలో సమూల మార్పు,పదకొండు వందల కోట్లతో అమ్మ ఆదర్శ పాఠశాలలు, టీచర్ల నియామకం, వైద్య విద్య ఉపాధి పై ప్రత్యేక శ్రద్ధ చూపించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సుంకరి రమేష్,జమ్మికుంట పట్టణ మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు, పూదరి రేణుక, తోట సప్న, మార్కెట్ డైరెక్టర్ సూర్య, బిజిగిర్ షరిఫ్ మత గురువులు మౌలానా గులామ్ యాసిన్ సాహబ్‌బీఖాజా పాషా సాహబ్ తో పాటు దర్గా కమిటీ కార్యనిర్వాహణ అధ్యక్షుడు మొహమ్మద్ తౌఫీక్ హుస్సేన్, జమ్మికుంట మైనార్టీ సెల్ నాయకులు మహమ్మద్ అలీ షరీఫ్,అజ్మత్, అబ్బాస్,సర్వర్, గౌస్, సాదిక్,అల్తాఫ్ ఇమ్రాన్ తదితరులు పాల్గున్నారు .

## మాజీ సర్పంచ్ వజ్ర కృష్ణమూర్తి భౌతికకాయానికి నివాళులు అర్పించిన మాజీ జెడ్పిటిసి డాక్టర్ శ్రీ రామ్ శ్యామ్



కరీంనగర్/జమ్మికుంట/నవంబర్ 08/అక్షరం న్యూస్:

జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ వజ్ర కృష్ణమూర్తి శుక్రవారం రోజున గుండెపోటుతో మరణించారు. విషయం తెలుసుకున్న జమ్మికుంట మాజీ జెడ్పి టిసి డాక్టర్ శ్రీరామ్ శ్యామ్ ఆయన భౌతిక కాయానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యామ్ మాట్లాడుతూ కృష్ణమూర్తి సర్పంచిగా ఉన్న సమయంలో అందరితో కలవడిగా ఉంటూ గ్రామ సమస్యలను తీర్చడంలో ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు. పార్టీలు వేరైనా పార్టీలకతీతంగా గ్రామ అభివృద్దే ధ్యేయంగా పని చేశారని అన్నారు. కృష్ణమూర్తి అకాల మరణం చెందడం బాధాకరమని వారి కుటుంబ సభ్యులు మనోధర్యంగా ఉండాలని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మాజీ జెడ్పిటిసి తో పాటు జమ్మికుంట మాజీ సర్పంచ్ ఎర్రం సురేందర్ రాజు, సదానందం కుమార్ అశోక్ వెంకటేష్ తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

## పోగొట్టుకున్న పుస్తెలతాడు మహిళకు అందజేసిన పట్టణ సీఐ రామకృష్ణ గౌడ్




కరీంనగర్/జమ్మికుంట/నవంబర్ 08/అక్షరం న్యూస్:

జమ్మికుంట పట్టణంలోని కాకతీయ డిజి స్కూల్ ముందు వీణవంక రోడ్డులో పుస్తెలతాడు మాచనపల్లి గ్రామానికి చెందిన కనవేన తిరుపతి, కనవేన ప్రశాంత్ రోడ్డుపై వెళ్తుండగా పుస్తెలతాడు కనబడిన వెంటనే ఎవరో పోగొట్టుకున్నారని గుర్తించి స్థానిక పోలీస్ స్టేషన్ లో అందించారు. వెంటనే పట్టణ సిఐ ఎస్ రామకృష్ణ గౌడ్ పుస్తెలతాడు పోగొట్టుకున్న మహిళను ఎవరు అని ఎంక్వయిరీ చేసి ఇల్లందకుంట మండలం మల్యాల గ్రామానికి చెందిన నేరెళ్ల స్రవంతి పుస్తెలతాడు పోగొట్టుకున్నట్లు గుర్తించి పోలీస్ స్టేషన్ కు పిలిపించి పుస్తెలతాడును స్రవంతికి అందజేశారు. బాధ్యతయుతంగా వ్యవహరించి పుస్తెలతాడు దొరకగానే పోలీస్ స్టేషన్లో అందజేసిన కనవేన తిరుపతి, కనవేన ప్రశాంత్ లను సిఐ అభినందించారు.

# తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 8 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో గౌరవ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక చౌరస్తాలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాల్వలింగస్వామి మరియు లీడర్ మహంకాళి స్వామి హాజరై జన్మదిన కేకును వారి చేతుల మీదుగా కట్ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 6 గ్యారంటీలను అమలు చేస్తూ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం 200 యూనిట్ల ఉచిత కరెంటు 500 గ్యాస్ కలెక్షన్స్ సన్న బియ్యం 10 లక్షల రూపాయల ఆరోగ్య శ్రీ పథకాలను అమలు చేస్తూ మరియు రైతు భరోసా లాంటి సంక్షేమాలను దిగ్విజయంగా అమలు చేస్తూ పేదల పక్షపాతిగా నిలిచారు అంతేకాకుండా బీసీలకు న్యాయం చేయాలని సంకల్పంతో 42 శాతం రిజర్వేషన్ సాధించాలని



అసెంబ్లీలో తీర్మానం చేయించడం జరిగింది మరియు



ఎస్సీ వర్గీకరణ దేశంలోనే మొట్టమొదటి రాష్ట్రంగా నిలవడం జరిగింది సంక్షేమ సారథిగా రాష్ట్ర ప్రజల మన్ననలు పొందుతున్నటువంటి రేవంత్ రెడ్డి పక్షాన రాష్ట్ర ప్రజలు అండగా ఉన్నారని అన్నారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు దిటి బాలరాజు, గట్ల రమేష్, ఎండి ముస్తఫా, బొమ్మక రాజేష్, పెద్దల్లి ప్రకాష్, నాయిని ఓదెలు యాదవ్, సింహాచలం, ఉమాదేవి సాంబమూర్తి, మాలెం మధు,ఉల్లంగుల రమేష్, చుక్కల శ్రీనివాస్, ధోలికట్ట సతీష్, పంజా శ్రీనివాస్, దాసరి విజయ్, చెరుకు బుచ్చిరెడ్డి, గజాబింకర్ బాబు, శివ, గుడికందుల రవి, శ్రీనివాస్ రెడ్డి శోభ స్వప్న హవీద్ రమేష్ గడ్డం శ్రీనివాస్ దశరథం, భూషణ్ గౌడ్, తదితరులు అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి శిక్షణలో తెలంగాణా రాష్ట్ర రిసోర్స్ పర్సన్ గా అట్ల శ్రీనివాస్ రెడ్డి



జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 8 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రీజనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్ మైసూరు లో నిర్వహించిన కెరియర్స్ ఇన్ వోకేషనల్ ఎడ్యుకేషన్ అండ్ ఇంటర్ప్రినర్షిప్ ముగింపు శిక్షణ కార్యక్రమంలో రీజనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్ మైసూర్ ప్రిన్సిపాల్ చేతుల మీదుగా అట్ల శ్రీనివాస్ రెడ్డి సర్టిఫికెట్ అందుకున్నారు.

జిల్లాకు చెందిన ప్రత్యేక విద్యా ఉపాధ్యాయుడు స్కూల్ అసిస్టెంట్ అట్ల శ్రీనివాస్ రెడ్డి ప్రాంతీయ విద్యా సంస్థ మైసూరు లో ఈనెల 6 నుండి 8 వరకు జరిగిన కెరియర్స్ ఇన్ వోకేషనల్ ఎడ్యుకేషన్ అండ్ ఇంటర్ప్రినర్షిప్ ఫర్ స్కూల్ కౌన్సిలర్స్ అనే జాతీయ స్థాయి శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసి రీజనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్ ప్రిన్సిపాల్ ప్రద్యుమ్న కుమార్ శెట్టి చేతుల మీదుగా సర్టిఫికేట్ అందుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ అట్ల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఈ శిక్షణ కార్యక్రమంలో వృత్తి విద్య మరియు వ్యాపారాభివృద్ధి పట్ల మరింత స్పష్టతను మెలకువలను తెలుసు కోవడం జరిగింది. విద్యార్థుల్లో నైపుణ్యాభివృద్ధి, సృజనాత్మకత, మరియు ప్రొఫెషనల్ గైడెన్స్ మెరుగుదలకు ఈ శిక్షణ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుంది. నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ 2020 లక్ష్యాలను పాఠశాల స్థాయిలో అమలు చేయడానికి ఇలాంటి శిక్షణలు ఉపాధ్యాయులకు మార్గదర్శకంగా నిలుస్తాయి అని తెలిపారు.ఈ శిక్షణ కార్యక్రమంలో తెలంగాణ నుండి ఎస్సీఆర్టీ ఫ్యాకల్టీ సభ్యులు డా. సిహెచ్. భరణి కుమార్, రిసోర్స్ పర్సన్ లు డా. శ్రీధర్, డా. కందాల రామయ్య, చిదురాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో డా. దీపక్ ప్రధాన్, ప్రోగ్రామ్ డైరెక్టర్ మరియు జాయింట్ డైరెక్టర్, డా. సంగమేశ్వర, ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా. పరుల్ సింగ్ సైకాలజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎన్సీఈఆర్టీ మరియు డా. ప్రపోల్ చంద్ర రిజిస్ట్రార్, చాణక్య యూనివర్సిటీ తదితరులు అట్ల శ్రీనివాస్ రెడ్డిని అభినందించారు.

## గోదావరిఖని పట్టణంలో మైసమ్మ ఆలయాలపై విధ్వంసం తీవ్ర ఆవేదన వ్యక్తం చేసిన పెదపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ



జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 8 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

గోదావరిఖని పట్టణంలో భక్తుల మనోభావాలను దెబ్బతీసేలా, సుమారు 48 మైసమ్మ ఆలయాలను అధికారులు కూల్చివేయడం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాను అని ఒక ప్రకటనలో తెలిపారు.ఇది భక్తుల విశ్వాసాన్ని అవమానపరచే చర్యగా మాత్రమే కాకుండా, స్థానిక ప్రజల సాంస్కృతిక, ఆధ్యాత్మిక విలువలను తాకే దురదృష్టకర సంఘటనగా పరిగణించాలి.

ప్రజల భావోద్వేగాలను పరిగణనలోకి తీసుకోకుండా, సాంప్రదాయంగా పూజించబడుతున్న దేవాలయాలను ధ్వంసం చేయడం పూర్తిగా అన్యాయం. ఈ ఘటనకు బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యంగా జిల్లా మంత్రివర్యులు శ్రీధర్ బాబు ని కోరుతున్నాను.భక్తుల మనోభావాలను గౌరవించడం ప్రతి ప్రభుత్వ బాధ్యత. ఈ ఘటన పట్ల నిర్లక్ష్యం చూపిస్తే, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు మళ్లీ జరగకుండా ఉండవు.

ఈ అంశాన్ని ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి దృష్టికి కూడా తీసుకెళ్తాను.

గోదావరిఖని ప్రజలు చూపుతున్న ఆవేదనను అర్థం చేసుకుని, ప్రభుత్వం వెంటనే స్పందించి దోషులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాను అని పేర్కొన్నారు.

## జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర నాయకుడు పైడి ఎల్లారెడ్డి



కామారెడ్డిజిల్లా/ ఎల్లారెడ్డి/ నవంబర్ 8/ అక్షరంన్యూస్:

హైదరాబాద్ లోని జూబ్లీహి ల్స్ నియోజకవర్గ ఉపఎన్నికల్లోభాగంగా బి జెపిఅభ్యర్థితరపున బిజెపి రాష్ట్రనాయకు డు పైడిఎల్లారెడ్డి శనివారం ప్రచారంలో పా ల్గొని బిజెపిఅభ్యర్థి లంకల దీపక్ రెడ్డిని భా రీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అ భ్యర్థించారుఈసందర్భంగా ఆయన మాట్లా డుతూకాంగ్రెస్ పార్టీ నాయకులు పాలనను గాలికి వదిలేసి కుమ్ములాడుకుంటున్నారని ఉపఎన్నికల్లోబిజెపి అభ్యర్థిగెలిస్తేరాష్ట్ర ప్ర భుత్వంతన వైఫల్యాలనిచేతగానితనాన్ని ఒప్పుకొనితనతప్పులని సరిదిద్దుకొనిపాల నపైదృష్టిపెడుతుందనిఅన్నారుగత సాధా రణ అసెంబ్లీఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఏ ఒక్కహామీఇప్పటికీఅమలుకునోచుకోలే దని అన్నారు ప్రభుత్వానికి జూబ్లీహిల్స్ లో బిజెపిఅభ్యర్థిగెలుపుచెంపపెట్టులాంటిదని ఎట్టి పరిస్థితుల్లో కాంగ్రెస్ బారాసాకు ఓటు వెయొద్దనివారికి ఓటేస్తేఎంఐఎంకు ఓటేసి నట్టేనని తెలిపారు

ప్రచార కార్యక్రమంలో ఆయనతోపాటుబిజెపి నాయకులు కార్యక ర్తలు పాల్గొన్నారు

## సింగరేణి ఏరియా ఆసుపత్రిలో ప్రపంచ రేడియాలజీ దినోత్సవం



జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 8 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఘనంగా 130వ ప్రపంచ రేడియాలజీ డే వేడుకలు ఈ సందర్భంగా స్థానిక సింగరేణి ఏరియా హాస్పిటల్ లో శనివారం రేడియలాజీ రోజును హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ బి అంబిక ఏసీఎంవో పాల్గొని కేక్ కట్ చేసినారు. డాక్టర్ అంబిక మాట్లాడుతూ ఈరోజు డాక్టర్ డబ్ల్యూ సి రాంటీజెన్ ఎక్సరే కిరణాలనుఆవిష్కరించిన సందర్భాన్ని ప్రపంచవ్యాప్తంగా రేడియాలజీ డేగా జరుపుకుంటారు అని ఈ సందర్భంగా రేడియాలజీ టెక్నీషియన్సును ఉద్దేశించి మాట్లాడుతూ భద్రత ప్రమానలను దృష్టిలో ఉంచుకొని పేషెంట్లకు అత్యున్నత సేవలను అందించాలని ఆమె కోరారు మరియు వారి సేవలను కొనియాడుతూ రాబోయే రోజుల్లో కూడా ఇంకా ఉద్యోగరీత్యా నిష్ణాతులై అత్యున్నతమైనటువంటి సేవలందించాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పి ప్రసన్నకుమార్ డి వై సి ఎం ఓ డాక్టర్ విష్ణుమూర్తి పాథాలజిస్ట్ , డాక్టర్లు రమేష్ మద్దిలేటి వి శ్రీనివాస్ సీనియర్ పర్సనల్ ఆఫీసర్ జీదుల శ్రీనివాస్ సీనియర్ టెక్నీషియన్ సొసైటీ ఆఫ్ ఇండియన్ గ్రాఫర్స్ అసోసియేషన్ తెలంగాణ ఉపాధ్యక్షులు శ్రీ యాదవ రెడ్డి గారు, సీనియర్ టెక్నీషియన్లు బీడీ శాస్త్రి గారు ముక్తార్ అహ్మద్ తదితర తదితర రేడియో గ్రాఫర్స్ ఆఫీస్ సూపర్ బి మురళి తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థికంగా ఎదగాలి

• జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాంబాబు



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) నవంబర్ 08:

మహిళలు ఆర్థికంగా ఎదగాలని జిల్లా గ్రంథాల సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు అన్నారు శనివారం మండలంలోని ఖిలా షాపూర్ గ్రామంలో పాటు మండల కేంద్రంతో వనిత టీ స్టాల్ ను జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా, సామజికంగా ఎదగాలని మహిళా సంక్షేమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద పీట వేస్తూ అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని మహిళలకు సూచించారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే దృఢ సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళ్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో, ఐకెపి అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే విజయ రమణారావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ శ్రేణులు



ఓదెల/ పెద్దపల్లి నవంబర్ 08(అక్షరం న్యూస్)

సీఎం రేవంత్ రెడ్డి మరియు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు జన్మదిన వేడుకలను మల్లికార్జున స్వామి ఆలయ చైర్మన్ చీకట్ల మొండయ్య సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఓదెల భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం. కస్తూర్బా పాఠశాల విద్యార్థులకు పండ్లు స్వీట్లు పంపిణీ చేశారు అనంతరం బీసీ హాస్టల్ విద్యార్థులకు మోడల్ స్కూల్ విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం పలువురు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి పెద్దపల్లి శాసనసభ్యుడు చింతకుంట విజయ రమణారావు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండి తెలంగాణ ప్రజలకు పెద్దపల్లి ప్రజలకు మరిన్ని సేవలు అందించి అందరి మన్నలను పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ ఆళ్ళ సుమన్ రెడ్డి, ఆలయ చైర్మన్ చీకట్ల మొండయ్య, మాజీ సర్పంచులు పిట్టల రవికుమార్, సామ శంకర్ ఢిల్లీ, బొంగోని రాజయ్య గౌడ్, సింగిల్ విండో డైరెక్టర్ బోంగోని శ్రీనివాస్ గౌడ్, గోపు నారాయణరెడ్డి, బైరి రవి గౌడ్, బోడ కుంటి శంకర్, బోడకుంటి చిన్నస్వామి, చొప్పరి రాజయ్య ముదిరాజ్, గోలి లింగారెడ్డి, కట్కూరు సమ్మిరెడ్డి, గట్టు యాదవ్, వంగ శ్రీనివాస్ యాదవ్, మినుగు సంతోష్, పడాల రాజు, కంకణాల భాస్కర్ రెడ్డి, గౌడ సంఘం మాజీ అధ్యక్షులు పచ్చిమట్ల శ్రీనివాస్ గౌడ్, అంబాల కొమురయ్య, తీర్థాల రాజారాం, డాక్టర్ వెంకటేశ్వర్లు,

దొడ్డి శంకర్, ముప్పాల శంకర్, జంగా కొమురయ్య, కొండ శ్రీనివాస్ గౌడ్, తాళ్ల శ్రీనివాస్ గౌడ్ . కొంద్ర లక్ష్మణ్ రేగుల సదానందం రాచర్ల రమేష్. రాచర్ల ఓదెలు. తోపాటు పాటు వివిధ గ్రామాల పార్టీ అనుబంధ సంఘాల నాయకులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## రాజన్న సిరిసిల్ల జిల్లా సీనియర్ సిటిజన్ అసోసియేషన్ పాలకవర్గ “ప్రమాణస్వీకారం”

- ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆర్డీవో





రాజన్న సిరిసిల్ల/ జిల్లా స్టాపర్/ నవంబర్ 8 (అక్షరం న్యూస్):

తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్ అసోసియేషన్ రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ అధ్యక్షులుగా చేపూరి బుచ్చయ్య పాలకవర్గం ప్రమాణ స్వీకారం చేశారు.

జిల్లా కేంద్రంలోని సీనియర్ సిటిజెన్ అసోసియేషన్ రాజన్న సిరిసిల్ల జిల్లా ఎన్నికల అధికారిగా జ్ఞానేశ్వర్ హైదరాబాద్ సహాయ ఎన్నికల అధికారిగా డాక్టర్ జనపాల శంకరయ్య ఆధ్వర్యంలో ఎన్నికల నిర్వహణ ఘనంగా నిర్వహించారు. నూతన అధ్యక్షులుగా చేపూరి బుచ్చయ్య, ప్రధాన కార్యదర్శి కోడం నారాయణ, ఉపాధ్యక్షులు శ్రీగాదమైసయ్య, ఏనుగుల ఎల్లయ్య, కోశాధికారిగా దొంత దేవదాసు, సహాయ కార్యదర్శులు గౌరిశెట్టి ఆనందం, అంకారపు జ్ఞానోబా, వికృతి ముత్తయ్య గౌడ్ కార్య నిర్వహణ కార్యదర్శులు గుడ్ల శ్రీధర్, గజ్జల్లి రామచంద్రం, తమకం రామానుజమ్మ, మాదిరెడ్డి అంజనా దేవి, ప్రచార కార్యదర్శిగా బెజవాడ కైలాసం 17 మంది ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల రెవెన్యూ అధికారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ వృద్ధులు వెలిగే జ్యోతులని వారి అనుభవాలు వారి జీవితంలో అనుభవించిన కష్టసుఖాలు పదిమందికి తెలియజేయాలని అన్నారు. సీనియర్ సిటిజన్ వారికి ప్రభుత్వం నుండి ప్రభుత్వ అధికారుల నుండి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. రాష్ట్ర అధ్యక్షులు పి నరసింహారావు కొత్తగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులను ప్రమాణ స్వీకారం చేయించారు. రాష్ట్ర అధ్యక్షులు పి నరసింహారావు మాట్లాడుతూ 2007 వయోవృద్ధుల పోషణ సంరక్షణ చట్టం గురించి క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ చౌదరి, రాష్ట్ర స్థాయి నాయకులు సీనియర్ సిటిజన్ సభ్యులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే విజయ రమణారావు జన్మదిన వేడుకలు




పెద్దపల్లి జిల్లా,నవంబర్ 8 అక్షరం న్యూస్:

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మరియు పెద్దపల్లి శాసన సభ్యులు చింతకుంట విజయ రమణారావు జన్మదిన వేడుకలను కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి బాణాసంచా కాల్చుతూ సీఎం రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తున్న రేవంత్ రెడ్డికి నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందని ఆయన నాయకత్వం యువతకు ప్రేరణ నిలుస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో మండల మార్కెట్ కమిటీ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి,మాజీ జెడ్పిటిసి లంక సదయ్య, మాజీ సర్పంచ్ మాదాసి సతీష్, యువజన సంఘం మండల అధ్యక్షులు సొన్నాయి టెంకం శివరామకృష్ణ, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు గీస రాజు, గ్రామ శాఖ అధ్యక్షులు అల్లం దేవేందర్ యాదవ్, మాజీ ఎంపిటిసి బంగారి రమేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఎనగంటి రవి, ధ్యాగేటి రామచంద్రం, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ జిన్న రామచంద్రా రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు గోలి సుధాకర్, మద్దుల నరేష్, గరిగంటి ఐలయ్య, తాంద్ర గోవర్ధన్, దారంగుల నరేందర్, కాంగ్రెస్ పార్టీ అభిమానులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 16న కొత్తగూడెంలో ‘మెగా జాబ్ మేళా’

- మరిన్ని కంపెనీలు పాల్గొనేలా కృషి.
- ఐదు వేల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా మెగా శిభిరం
- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని .

భద్రాద్రి కొత్తగూడెం /కొత్తగూడెం / నవంబర్ 8 / అక్షరం న్యూస్ –: నవంబర్ 16న కొత్తగూడెంలోని కొత్తగూడెం క్లబ్బులో సింగరేణి సంస్థ సౌజన్యంతో మెగా జాబ్ మేళా నిర్వహించబోతున్నామని, ఈ మెగాజాబ్ మేళా శిభిరాన్ని కొత్తగూడెం నియోజకవర్గంతోపాటు






పరిసర గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసికువాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు కోరారు. శనివారం అయన మాట్లాడుతూ తొలుత 65 కంపెనీలు జాబ్ మేళా శిభిరంలో పాల్గొనేందుకు ఆహ్వానించామని, మరిన్ని కంపెనీలు శిభిరంలో పాల్గొనేవిధంగా కృషి చేస్తున్నామని, ఐదువేలకు చేరువయ్యేలా ఉద్యోగాలు కల్పించె లక్ష్యంతో శిభిరాన్ని నిర్వహించే విధంగా ప్రణాళిక సిద్ధం చేశామని తెలిపారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియకు సంబంధించిన క్యూయర్ స్కానరును సోషల్ మీడియా మాధ్యమాలు, కరపత్రాలు, వాల్ పోస్టర్లు, స్టిక్కర్లు, హోర్డింగులు ద్వారా అందుబాటులోకి తెచ్చామని, నేరుగా ఈ స్కానర్ ద్వారా నిరుద్యోగులు రిజిస్ట్రేషన్ చేసుకొని 16న జరిగే ఇంటర్వ్యూకు హాజరుకావాలని, నేరుగా కూడా శిభిరంలో రిజిస్ట్రేషన్ చేసుకునే వెసులుబాటు కల్పిస్తున్నామని తెలిపారు. ఒక్కో అభ్యర్థి ఐదు సంస్థలకు సంబంధించి ఇంటర్వ్యూలో పాల్గొనవచ్చని తెలిపారు. కార్యక్రమానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను ఆహ్వానించామని, జిల్లా ఉన్నతాధికారులు ప్రారంభ కార్యక్రమంలో పాల్గొంటున్నట్లు తెలిపారు. సింగరేణి అధికారులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, పట్టణ గ్రామీణ ప్రాంతాల్లో విస్తృతంగా ప్రచారం కల్పించి పెద్ద సంఖ్యలో నిరోద్యోగులు శిభిరంలో పాల్గొనే విధంగా ముందస్తు చర్యలు తీసుకోవాలని శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు కోరారు.

# గంజాయి వంటి మత్తు పదార్థాల బారిన పడి జీవితాలను నాశనం చేసుకోవద్దు : కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్..





**చైతన్యం-డ్రగ్స్ పై యుద్ధం కార్యక్రమాలలో భాగంగా కొత్తగూడెం 3టౌన్ పోలీసుల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు.**

**జిల్లా పోలీస్ కళాజాత వారిచే కొత్తగూడెం రైల్వే స్టేషన్ ఆవరణలో డ్రగ్స్ పై అవగాహనా కార్యక్రమాల ఏర్పాటు.**

భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / నవంబర్ 8 / అక్షరం న్యూస్ –:

జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా నెల రోజుల పాటు చేపడుతున్న “చైతన్యం- డ్రగ్స్ పై యుద్ధం “ కార్యక్రమాలలో భాగంగా శనివారం కొత్తగూడెం 3టౌన్ పోలీసుల ఆధ్వర్యంలో పోలీస్ కళాజాత వారిచే రైల్వే స్టేషన్ ప్రాంగణంలో సాంస్కృతిక కార్యక్రమాల లో ద్వారా అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ గంజాయి వంటి మత్తు పదార్థాల బారిన పడి యువత తమ అమూల్యమైన భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని అన్నారు. తల్లీదండ్రులు తమ పిల్లల కదలికలపై నిత్యం ఒక కంట కనిపెడుతూ వారు చెడు మార్గంలో నడుచుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. జిల్లా ప్రజలకు డ్రగ్స్ వినియోగం వలన కలిగే అనర్థాలపై అవగాహన కల్పించేందుకే జిల్లా ఎస్పీ గారి ఆదేశాలతో నెల రోజుల పాటు చైతన్యం పేరుతో అవగాహనా కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని తెలిపారు. డ్రగ్స్ రవాణా, వినయోగంపై ఎవరికైనా సమాచారం తెలిస్తే వెంటనే పోలీస్ వారికి సమాచారం అందించాలని కోరారు. అనంతరం జిల్లా పోలీస్ కళాజాత వారి చేత హాస్యాస్పదమైన స్కిట్లతో ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్థానికులను అలరించారు.

ఈ కార్యక్రమంలో కొత్తగూడెం 2టౌన్ సీఐ ప్రతాప్, చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు, కొత్తగూడెం 3టౌన్ సీఐ శివప్రసాద్,1టౌన్ సీఐ కరుణాకర్ మరియు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఏజెన్సీలో ప్రభుత్వ వైద్య సేవలు భేష్ సి ఆర్ ఎం జాతీయ బృందం

భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ నవంబర్ 8 /అక్షరం న్యూస్ :

తెలంగాణ వైద్యవిధాన పరిషత్ ఆసుపత్రులలో అందిస్తున్న వైద్య సేవలను సీఆర్ఎం ( కామన్ రివ్యూ మిషన్) బృంద సభ్యులు కొనియాడారు. జాతీయ బృందం ఆసుపత్రులలో అందుతున్న వైద్యసేవలను పరిశీలించిన అనంతరం డాక్టర్ జీబీ సింగ్ రాష్ట్ర స్థాయిలో ప్రభుత్వానికి ఇచ్చిన నివేదికలో ఇల్లందు, భద్రాచలం ఆసుపత్రుల సేవల పై ప్రత్యేక ప్రస్తావన తెచ్చారు. మారుమూల ప్రాంతాల్లో సైతం స్పెషలిస్ట్ వైద్యసేవలు అద్భుతంగా అందుతున్నాయని, మంచి ప్రమాణాలు పాటిస్తూ, నాణ్యమైన వైద్యం అందిస్తున్నారని కొనియాడారు. సిబ్బంది అంకిత భావంతో సేవలు అందిస్తున్నారని చాలా మంది ఆసుపత్రులలో అన్ని వార్డులను పరిశీలించినప్పుడు తెలిపారు. క్షుణ్ణంగా రోగులతో తాముమాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసుకున్నామని, వైద్య సేవల పై అందరూ సంతృప్తి వ్యక్తం చేశారని అన్నారు. ఆసుపత్రుల్లో వార్డులు, ఆపరేషన్ థియేటర్, లేబర్ రూమ్ లు చాలా బాగా నిర్వహిస్తున్నారని, సానిటేషన్ కూడా బాగుందని కితాబిచ్చారు. జిల్లాలోని డయాలసిస్ సేవలు చాలా బాగున్నాయని అన్ని సెంటర్స్ లో అన్ని బెడ్స్ నిండి ఉన్నాయన్న సంగతి తాము గమనించామని తెలిపారు.

ఇల్లందు ఆసుపత్రిలో భవన స్థలం తక్కువ ఉన్నప్పటికీసేవలు స్థాయికి మించి చేస్తున్నారని తెలిపారు.మారుమూల ప్రాంతాల్లో సైతం రేడియాలజిస్ట్, మత్తువైద్యులు, ఇతర స్పెషలిస్ట్ వైద్యులు ఉండడం, టిఫాస్కాన్ సేవలు ఉండడం విశేషం అని తెలిపారు.భద్రాచలం ఆసుపత్రి జిల్లాకే గర్వకారణం అని, 200 పడకలతో ఐసీయూ, ఎస్ఎన్సీయు, ఎన్ఆర్సీ, ఆపరేషన్ థియేటర్ సేవలు అద్భుతంగా, ఆదర్శంగా ఉన్నాయన్నారు. తీవ్రస్థాయిలో సిబ్బంది కొరత ఉన్నా వాటిని అధిగమించి అక్కడ ఉన్న సిబ్బంది ఎంతో కష్టపడి పనిచేస్తున్నారని కితాబిచ్చారు. సిబ్బంది కొరత తీరితే మరింత సేవలను అందించే అవకాశం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ఆసుపత్రులలో మౌలిక

వసతులు, సీఎస్ఆర్ నిధుల వినియోగం, ఇతర విషయాలలో జిల్లా కలెక్టర్ మద్దతు, ప్రోత్సాహం బాగుందని తెలిపారు. ఈ సమావేశంలో సీఆర్ఎం సభ్యులతో పాటు రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ కమిషనర్ సంగీత సత్యనారాయణ, టీవీవీపీ కమిషనర్ డాక్టర్ అజయ కుమార్, డైరెక్టర్ ఆఫ్ హెల్త్ డాక్టర్ రవీందర్ నాయక్, భద్రాద్రి జిల్లా డీసీహెచ్ఎస్ డాక్టర్ రవి బాబు, డీఎంహెచ్ ఓ డాక్టర్ జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## గవర్నర్ ఎన్నికల్లో వివేక్ రామస్వామి

### సంపూర్ణ మద్దతు ప్రకటించిన ట్రంప్

న్యూయార్క్,నవంబర్8 ఇటీవల మూడు అమెరికా రాష్ట్రాల్లో జరిగిన ఎన్నికల్లో భారత సంతతి వ్యక్తులు గెలుపొందిన నేపథ్యంలో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అప్రమత్తమయ్యారు. ఒహాయో గవర్నర్ ఎన్నికల్లో పోటీ పడుతున్న రిపబ్లికన్ నేత, భారత సంతతికి చెందిన వివేక్ రామస్వామికి తన పూర్తి మద్దతు ప్రకటించారు. ఆయన సమ్థింగ్ స్పెషల్ అంటూ ప్రశంసల్లో ముంచెత్తారు. వివేక్‌కు అండగా ఉండాలని తన మద్దతుదారులకు పిలుపునిచ్చారు. ఒహాయాలో ఇప్పటికే వివేక్ తన సత్తా చాటారని గుర్తు చేశారు. వివేక్‌పై ట్రంప్ మద్దతుదారులు కొందరు జాత్యాహకారం ప్రదర్శిస్తున్న తరుణంలో ఈ పోస్టు ఆసక్తికరంగా మారింది .వివేక్‌పై ప్రశంసలు కురిపిస్తూ డొనాల్డ్ ట్రంప్ తన సోషల్ మీడియా వేదిక ట్రూత్ సోషల్‌లో ఈ పోస్టు పెట్టారు. ’నాకు వివేక్ బాగా తెలుసు. అధ్యక్ష ఎన్నికల్లో నాతో పోటీ పడ్డారు. అతడు యువకుడు.. చాలా స్మార్ట్. మన దేశమంటే ఆయనకు నిజంగా ఎంతో ఇష్టం’ అని ప్రశంసలు కురిపించారు. ఒహాయో గవర్నర్ పదవికి పోటీ పడుతున్న వివేక్‌కు పూర్తిస్థాయిలో మద్దతు తెలిపారు. ’మీ రాష్ట్ర గవర్నర్‌గా వివేక్.. ఆర్థికాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తారు. పన్నులు తగ్గించేందుకు, నిబంధనలను సరళతరం చేసేందుకు, మేడ్ ఇన్ యూఎస్ఏ విధానాన్ని ప్రోత్సహించేందుకు శ్రమిస్తారు’ అంటూ స్పష్టంగా తన మద్దతు తెలిపారు.ఇంధన రంగంలో అమెరికా ఆధిపత్యాన్ని కొనసాగించేందుకు, సరిహద్దు భద్రతను మరింత పటిష్టం చేసేందుకు వివేక్ కృషి చేస్తారని హామీ ఇచ్చారు. నేరాల నిర్మూలన, మిలిటరీ సిబ్బంది కోసం సంక్షేమ చర్యలు, లా అండ్ ఆర్డర్, ఎన్నికల వ్యవస్థ సమగ్రతను వివేక్ కాపాడతారని తెలిపారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609